శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
పండిత ముద్రణము వెల రూ 4 0-9
(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)
సంస్కృత మూలము, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్య విశేషార్థ వివరణలుగల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. ఖద్దరు బైండు
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, తంబుశెట్టి వీధి — జి. టి. మదరాసు.

Morning Edition

ఆంధ్రపత్రిక

317526

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త వేటూరి ప్రభాకరశాస్త్రి
తెలుగుదనము, తెలుగు సంప్రదాయాలు, తెలుగుభాష అవతరించిన విధము తెలుగు తేటదనము, తెలుగు కవితాపారమ్యము శాస్త్రిగారి పాతిక ముప్పయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నది. వెల రు 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు

The Andhra Patrika, Madras. } Regd No.M. 1118 Vol 36 No. 166 SATURDAY 17th SEPTEMBER 1949 వెలఒకరూపాయి } Founder: K.NageswaraRao

నవ్యాంధ్రవికాసంలో మన ఉత్కృష్టశిల్పసంపదప్రాశస్త్యం

విజయవాడలో ప్రదర్శనప్రారంభోత్సవం: సర్ ఎస్. వి. రామమూర్తిగారి ఉద్బోధ

"నా రామపాదసాగరం కలలు కూడా ఆంధ్రకవిత్వంలో ఒకభాగమే"

విజయవాడ, సెప్టెంబరు 16 "ఆంధ్ర శిల్పచరిత్రలో నేడు పునరుజ్జీవనం అనవరంగా కనపడుతున్నది అజంతా సంప్రదాయులు తిరిగి నవచైతన్యంతో ఆంధ్రశిల్ప వ్యాహారంలో వెల్లివిరియాలి ఆంధ్రులలో నిభృతంగా వున్న ఆదర్శవాదం యదార్థవాదంగా పర్యవసించి లోక కల్యాణం చేకూర్చగలదని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని నేడిచ్చట జరిగిన ఆంధ్ర శిల్ప కళాప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఆంధ్ర మేధావులలో ప్రఖ్యాతులైన సర్ శొంఠి రామమూర్తి పంతులుగారు ఉద్ఘాటించారు

సర్ రామమూర్తిగారు నేడిచ్చట ప్రారంభమైన ఆస్థానకవి శతవధాని బ్రహ్మశ్రీ చెళ్ళపిల్ల వెంకటశాస్త్రిగారి సన్మాన మహోత్సవావసరంలో జరుగుతూవున్న ఈ శిల్ప ప్రదర్శనోత్సవాన్ని ప్రారంభిస్తూ ఆంధ్రకవిత్వము, ఆంధ్ర సంగీతము, ఆంధ్ర శిల్పము - వీటి ఔత్కృష్ట్యాన్ని గూర్చి ప్రసంగించారు. కవిత్వంలో ఆంధ్రులు కొత్తదారులు త్రొక్కటం ముదావహం, ఒక కొత్త ఆకర్షణతో, ఆంధ్రకవులు కావ్య నిర్మాణంచేస్తూ కొత్త పోకడలతో తమ భావాలనుచిత్రిస్తూ పోతూ వున్నారు. సమాజంలోమార్పులు సంభవిస్తే, వారు ఆ మార్పులనుతమలోప్రతిఫలింపజేస్తున్నారు అవసరమైనచోట స్వార్థత్యాగానికిగూడా వారు సైనం దీయిడంలేదు అసలు ఆంధ్రులలత్త్వమే అటువంటిది అని ఆయన అన్నారు

ఆంధ్రజాతికి తాను చేసిన సేవను గూర్చి ప్రసంగిస్తూ, రామపాదసాగర ప్రస్తక్తితెచ్చి అదిగూడా ఆంధ్రకవిత్వంలో ఒక భాగమేనని ఆయన అన్నారు అంతశబ్దాలతో కవిత్వానికి పూనుకుంటే నేను కంకరరాళ్ళతో రామపాదసాగరమనే కావ్య కుసుమాన్ని సృష్టించాలని ఆశించానని ఆయన అన్నారు ఇది నట్టి స్వప్నం అని ఎవరన్నా అనగలిగితే, గభీర రురీప దృశ్యమైన జీవితంలో కలలు గూడా ఒక భాగమేనని నేను అంటాను. ఒక

(4 వ పేజీ చూడుడు)

అలగాపురంగ్రామంపై కమ్యూనిస్టుల దాడి

ముగ్గురి హత్య

నిజాంరాష్ట్రం, సెప్టెంబరు 16 ఆయుధ పాణులగు కమ్యూనిస్టులు సెప్టెంబరు 13 తేదీన హుజూరు నగర్ తాలూకా అలగాపురం గ్రామముపై దాడిచేసికర్నాటి కిరయ్య అనువతని, అతని భార్యను వారి అల్లుడు వీరలింగయ్యను చంపివేసిరి కమ్యూనిస్టు పార్టీ నిధికి ద్రవ్యము సమర్పించ నిరాకరించుట చేత ఈ ముగ్గురు ఈ భండగీంద్ర ఆగ్రహమునకు గురియైరని చెప్పుచున్నారు గత 15 రోజులలో హుజూరు నగర్ తాలూకాలో 4గురు హత్యగావింపబడిరని వార్తలు వచ్చినవి

వాలియుడ్ దౌలా వారసత్వపు కేసు

హైదరాబాదు, సెప్టెంబరు 15 వాలియుడ్ దౌలా వారసత్వపు కేసుపై న్యాయమూర్తులు సర్ యస్. మీర్జా హస్సన్‌గారలు చెప్పిన తీర్పును అనులరుపకుండా మిలిటరి గవర్నర్ న్యాయఫలహారాదైన సర్ జార్జి స్పెన్సరు పునః పరిశీలనార్థం నివేదించాలని నైజాం ఈ వేళ ఫర్మానా చేసెను.

సర్ ఎకారల్ ఉమేరా సైగాను (వారసత్వపు కేసు నడుస్తున్న జిల్లా) జాగీరు అడ్మినిస్ట్రేటరు ఈ వేళ స్వాధీన పరుచుకున్నాడు. ఈ జిల్లాలో 397 గ్రామాలు ఉన్నవి. విస్తీర్ణం 1 లక్ష 50 వేల ఎకరాలు, ఆదాయం 2 లక్షలు

(స్వ వి)

ప్రచండమైన భూకంపం

హైదరాబాదు, సెప్టెంబరు 15 భీకరం పేటకు 8,330 మైళ్ల దూరంలో ఒక చోటు కేంద్రంగా ప్రచండమైన భూకంపమొకటి సంభవించిందని ఇస్లామియా పరిశోధనశాలలో నేటి రాత్రి 1-29 కు రికార్డు చేయబడినది

ఆంధ్రరాష్ట్ర సంపాదన

ఆంధ్రమహాసభ రాయబార వర్గం ఢిల్లీ ప్రయాణం

గుంటూరు, సెప్టెంబర్ 16 ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం సందర్భంలో కాంగ్రెస్ అగ్రనాయకులవద్దకు ఆంధ్రమహాసభ తరఫున పోవుచున్న రాయబారవర్గ సభ్యులు నిన్న ఢిల్లీ బయలుదేరిరి. మహాసభ అధ్యక్షుడు పుయ్యూరు కుమారరాజా ఢిల్లీలోనే వున్నారు. నిన్న గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు మరిద్దరూ వెళ్లారు రాయబారవర్గానికి అధ్యక్షుడే నాయకత్వము వహించును వీరు ముందు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గమును, తర్వాత ప్రధానామాత్యుని సందర్శించి ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణం విషయమై తమ అభిప్రాయమును తెల్పెదరు. (పి. టి ఐ)

బూరగూడెం షాహుకారు ఇంటిపై కమ్యూనిస్టుల దాడి

18 వేల రూ॥ల ఆస్తిదోపిడి

విజయవాడ, సెప్టెంబరు 16 తిరుపూరుతాలూకా బూరగూడెంగ్రామంలో సెప్టెంబర్ 14 వ తేదీరాత్రి సాయుధ కమ్యూనిస్టులు ఒక ధనికుని యింటిపై దాడిచేసి 18 వేల రూ కిమ్మతుగల ఆస్తిని దోచుకొనిపోయారు పన్నెండురాండ్ల కాల్చుటకు పరిపోయి మందుసుండులో వొక తుపాకిని గూడా పట్టుకొని వెళ్ళారు దోచుకొని వెళ్లిన 18 వేల రూ.ల ఆస్తిలో 10 వేల రూపాయల కరెన్సీ నోట్లు

10 మంది సాయుధ కమ్యూనిస్టు కాకిస్తులతో షాహుకారు యింటికివెళ్లి ముందుగా తుపాకి యివ్వమని అడిగారట. తుపాకిని మందుసుండు సామాను స్వాధీనం చేసుకొన్న తరువాత, ఇనుపపెట్టెతాళం చెవులు యిమ్మన్నారు వాటికి తీసుకొని యినుపపెట్టెను ఖాళీచేసి పారిపోయారు. అడ్డువస్తే చంపివేస్తామన్నట్లు రివాల్వరు చూపించి, యీ ఆస్తినంతా దోచుకొని వెళ్లారట.

ఈ ఉదంతం వినగానే కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ సి జె పింటో ఆ వూరు వెళ్ళి ఈ రాత్రి వచ్చాడు వారిని మా విలేఖరివెళ్ళి కలుసుకోగా ఈ దాడి కమ్యూనిస్టులు డబ్బుకోసం ఆయుధాలకోసం జరిపించేనని చెప్పారు కమ్యూనిస్టులు డబ్బుకు చాలా యిబ్బంది పడుతున్నారని అందుచేతనే యిలాంటి దోపిడీలకు పూనుకొన్నారని అన్నారు

సాయుధ పోలీసు దళం ఒకటి దోపిడీ దారులకోసం గాలిస్తున్నదని వెల్లడించారు.

లేకపక్సెస్, సెప్టెంబర్ 16 కొద్ది రోజుల్లో జరుగబోయే బక్కరాజ్యసమితి సమావేశంలో కనీసం ఒక మీటింగ్ కైనా సెక్రూ హాజరు కాగలడని ఆశిస్తున్నట్లు సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ నేడు పత్రికా విలేఖరులతో అన్నాడు

జాతీయభాషలప్రోత్సహించే బాధ్యతప్రభుత్వంపైనేఉంది

ప్రధానికుమారస్వామిరాజాఉద్ఘాటన

విజయవాడలో శతావధాని బ్రహ్మశ్రీ చెళ్లపిల్ల వేంకటశాస్త్రిగారికిఆస్థానకవిబిరుదప్రదానోత్సవం

"సామాన్యముగా కవులు అనాత్మవాదములలో దిగకుండ సృష్టిలోఉన్న సౌందర్యాన్ని వర్ణిస్తూ మానసిక ప్రపంచంలో ఓలలాడుచుండేవారు. కాని మన ఆస్థానకవులు సాంఘిక, రాజకీయ విషయములలో చేసిన సేవ అపారము. శ్రీ చళ్లపిల్ల వేంకటశాస్త్రిగారు తాము రచించిన కృతుల మూలముగా సంఘ అభివృద్ధిహారి జనులఅభ్యుదయము. ఆలయ ప్రవేశము మున్నగు విషయములలో గొప్పసేవచేసి యున్నారు." అని రాష్ట్ర ప్రధాని శ్రీ పూసపాటి కుమారస్వామిరాజాగారు శ్రీ వేంకటశాస్త్రిగారికి విజయవాడలో ఈనెల 17న ప్రభుత్వము తరఫున ఆస్థానకవి బిరుదును ప్రసాదించు సందర్భమున ప్రకటించిరి. ఆంధ్ర భాషాసమితివారు ఈ ఉత్సవమును విజయవాడలో ఏర్పాటు చేసిరి. మొదటి రోజున ఆంధ్రచిత్రకళా ప్రదర్శనం జరిగింది. మద్రాసు కౌన్సిల్ అధ్యక్షుడు ఆర్. బి. రామకృష్ణరాజుగారు అధ్యక్షత వహించిరి. సర్ యస్. వి. రామమూర్తిగారి ప్రదర్శనమునకు ప్రారంభోత్సవము చేసిరి. (వీరి ప్రసంగము మరొకచోట ప్రకటింపబడినది)

ప్రధాని ప్రసంగం

అధ్యక్షా! మహాశయులారా!

తెలుగు భాషాచరిత్రములో నేడు ఒక ముఖ్యమయినదినము. ప్రాచీన సాంప్రదాయాన్ని అనుసరించి కవిపుంగవులను గౌరవించే సుదినము. శ్రీ చళ్లపిల్ల వెంకటశాస్త్రిగారిని ప్రభుత్వమువారు ఆస్థాన కవిగా నియమించియున్నారు. వారిని గౌరవించుటకుగాను మనము యిక్కడ సమావేశమై యున్నాము. వారికి బిరుదు యిచ్చే గౌరవము నాకు యిచ్చినందుకు నా హృదయపూర్వక వందనములు. పండితులు, శాస్త్రవేత్తలు, నిండియున్న యీ సభలో ఆస్థానకవులకు బిరుదు యిచ్చుటకు భాషా ప్రవీణత్వముపొందిన ఒక మహా పండితునిచేత యీ బిరుదు యివ్వబడితే చాల పొందికగా యుండియుండును భాషాజ్ఞాన ప్రావీణ్యము రిత్యా మాస్తే నేను యీ కార్యములో పాల్గొనుటకు ఎంతమాత్రము అర్హతలేనివాడను.

చిరకాలము నుండి తమిళ దేశములో కాపురము చేయుచున్న తెనుగువారిలోనే చేరినవాడను. మా మాతృభాష అగు తెలుగు మాట్లాడడము మాత్రమే నిలబడియున్నది రాయడం చదవడము మాకురాదు. నేను కూడా తెలుగు భాషలో మాట్లాడడం

(4-వ పేజీ చూడుడు)

నిమిట్జ్ మధ్యవర్తిత్వానికి భారత ప్రభుత్వాన్ని ఒప్పించాలని కాశ్మీర్ కమీషన్ విఫలప్రయత్నం

ముందు కర్తవ్యం 2, 3 రోజుల్లో తేలవచ్చు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమీషన్ సభ్యులు ఈ వేళ న్యూఢిల్లీనుండి శ్రీనగర్‌కు తరలిపోయినారు తమరాయబార నైపుణ్యాన్ని భద్రతామండలికి నివేదించడానికై బహుశా వారు ఆదివారమే లేక సోమవారమే వెళ్ళి పోవచ్చును. తమ మధ్యవర్తిత్వ ప్రతిపాదనలకు ఇండియా పంపిన ప్రత్యుత్తరంలోని కొన్ని అంశాలమీద స్పష్టీకరణలు అడగడానికి కమీషన్ సభ్యులు న్యూఢిల్లీ వచ్చిరి.

తమ పాత ప్రతిపాదనలనే ఇంకా కాస్త దట్టంగా తేనె పట్టించి ఇండియా చేత వాటిని మింగించాలని కమీషన్ మళ్ళీ ప్రయత్నించింది. అడ్మిరల్ నిమిట్జ్ పంచాయితీకి సూత్రప్రాయంగా అంగీకరించడంవల్ల ఇండియాకు కలిగే నష్టం ఏమీ లేదనీ, ఏ అంశాలమీద నిమిట్జ్‌ని తీర్పు చెప్పమని అడగాలో ఇండియా పాకిస్తాన్లు ఉభయులుకలిసి అన్యోన్య సమ్మతిమీద నిశ్చయించుకోవచ్చుననీ, కమీషన్ వివరించిందట. ఆజాద్ కాశ్మీర్ సైన్యాలను నిరస్త్రంచేసి ఉద్వాసన చెప్పడం తప్పదనీ, మధ్యవర్తిత్వానికి విముఖం కాజాలదనీ, కమీషన్ సభ్యులు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

అయితే ఈ సైన్యాలను ఎప్పుడు ఏవిధంగా నిరస్త్రం చేయాలి. అన్నది మాత్రమే మధ్యవర్తి నిశ్చయిస్తాడట పంకయాతీతమైన ప్రాతిపదిక సూత్రాలమీద మధ్యవర్తిత్వానికి ఇయ్యకొనడం అపంథపమనీ ప్రధానమంత్రి పదేపదే ఉద్ఘాటించియున్నారు. ఆజాద్ కాశ్మీర్ సైన్యములకు ఉద్వాసన చెప్పితేగాని కాశ్మీరులో శాంతిసెలకొనదని ఇండియా అభిప్రాయపడుతున్నది. కమీషన్ కూడా ఆజాద్ సైన్యాలను నిరస్త్రం చెయ్యాలని అంగీకరించివున్నది కాబట్టి, వారిని ఎప్పుడు ఏవిధంగా నిరస్త్రం చెయ్యాలి

(4 వ పేజీ చూడుడు)

చెళ్లపిల్లకవి సన్మానసభాకార్యక్రమారంభం

విజయవాడ, సెప్టెంబర్ 16

గాంధి హైస్కూలులో శోభాయమానంగా అలంకరింపబడిన సుంటపంలో వెంకటశాస్త్రిగారి సన్మానపద శేటి పాయంకాలం రామకృష్ణరాజాగారి అధ్యక్షతను ప్రారంభమైనది. యీ సభకు, చాలా మంది కవులు, పండితులు, విద్వేశారు. ఆర్థికమంత్రి గోపాలరెడ్డి, అబ్బూరి రామకృష్ణరావు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీమతి అమ్మన్నరాజా గారలు సంస్కృతభాషలో మద్రాసు ఆస్థాన కవి నేటి సభకు వచ్చినవారిలో కలరు. సభ కార్యక్రమం పిచ్చిహరిసోదరుల వాగ్గస్వరముతో ప్రారంభమైనది ముఖ్య కార్యక్రమం ప్రారంభమయ్యే ముందు పురపాలక సంఘాధ్యక్షుడు టి. వి ఎస్ చలపతిరావుగారు రామకృష్ణరాజు, రామమూర్తిగారులకు సన్మానపత్రమును సమర్పించిరి. మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షపదవిని నిష్పక్షపాతముగా నిర్వహించు చున్నందులకు రాజాగారి పామర్థ్యమును కొనియాడుతూ, వారి కీర్తిని మరింతగా రాష్ట్రమును పాలించగలశక్తిగల అశిస్తున్నట్లు చలపతిరావుగారు తెల్పిరి పరిషాలా వ్యవహారంరంగములో బహుముఖ పామర్థ్యంగల రామమూర్తిగారిని ప్రభుత్వం వినియోగించుకోలేకున్నందుకు చలపతిరావుగారు విచారము వెల్లడించిరి. ఆయన రామపాదసాగరము, రాష్ట్రసాధన ఆత్మీయము త్వరలో ఫలించగలదని ఆశిస్తున్నామని అనిరి.

మద్రాసులో ఆంధ్రులు తమిళులు భాగస్వాములుగా వుండుటవల్ల తప్పేమీ లేదని, ఒకవేళ మద్రాసు వచ్చినా రాకపోయినా ఆంధ్రులకు రాష్ట్రము కావలెను, దత్తమండల ప్రజలు ఆంధ్రరాష్ట్రముకోసము ఆతురతపడుతున్నారని రామకృష్ణరాజాగారనిరి.

ఆంధ్రుల కోరుకున్న రామపాదసాగరం మాచ్‌ఖండ్ తుంగభద్రాప్రాజెక్టులరూపొందకపోవడానికివున్న అభ్యంతరాలు రాజకీయ అభ్యంతరాలేనని, రాష్ట్రం వచ్చేవరకు యీ ప్రాజెక్టులు రావని ఆంధ్రులు ఐక్యత పెంపొందించుకొని రాష్ట్రంకోసం పాటుబడాలని రామమూర్తిగారు సన్మానపత్రమునకు సమాధానముగా తెలిపిరి

పార్లమెంటు భాష

పరిషత్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 పార్లమెంటులో సభ్యులు హిందీలోగాని ఆంగ్లములోగాని మాట్లాడవలెనని, ఏ సభ్యుడైనను ఈ రెండు భాషలలోను ధారాళముగా మాట్లాడజాలక పోయినయెడల అతడు మాతృభాషలో మాట్లాడుటకు స్పీకర్‌గాని ప్రెసిడెంటుగాని అనుమతింపవచ్చునని, రాజ్యాంగ పరిషత్తునందలి కాంగ్రెస్‌పార్టీ నిర్ణయించినట్లు తెలియుచున్నది. పార్లమెంటు పేరువిధమున నిర్ణయించిన తప్ప 15 సంవత్సరముల తరువాత ఆంగ్లభాషలో ప్రసంగము లుండవు. రాష్ట్రీయ శాసనసభల సందర్భము నవ రాష్ట్రములు అధికార భాషలుగా గుర్తించిన ప్రాంతీయ భాషలు, హిందీ, ఇంగ్లీషు రాష్ట్రీయ శాసనసభలలో సుపయోగింపబడవలెనని, 15 సంవత్సరములయనంతరము పార్లమెంటు మరొక విధముగా నిర్ణయించినతప్ప ఆంగ్లములో ప్రసంగము లుండరావని కాంగ్రెస్ పార్టీవారు నిర్ణయించిరి.

అక్టోబర్ 4, 5 తేదీలలో కాంగ్రెస్ కార్యవర్గసమావేశం

కాశ్మీర్ సమస్యపై భారత ప్రభుత్వ విధానాన్ని కార్యవర్గం ఆమోదించే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 కాంగ్రెసు వర్కింగు కమిటీవారు అక్టోబరు 4,5 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమవుతారని తెలుస్తున్నది. ప్రధాని నెహ్రూ అమెరికాకు బయలుదేరే తరుణంలో జరుగనున్న ఈ సమావేశం ప్రముఖమైనదిగా భావించబడుతున్నది. కాశ్మీరు సమస్యను మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరించాలని ట్రూమన్ అట్లీలు చేసిన సూచనపట్ల ఇండియా అవలంబించిన వైఖరిని వర్కింగు కమిటీవారు ఆమోదిస్తారట

ప్రస్తుతం బొంబాయిలో అస్వస్థతనుండి కోలుకొంటున్న ఉపప్రధాని సర్దారు పటేలు, పశ్చిమబెంగాలు సమస్యపైనా, మద్రాసు మంత్రులపై ఆరోపణలపైనా చర్చజరిగేటప్పుడు సమావేశంలో పాల్గొంటారట

పశ్చిమ బెంగాలు ప్రధాని డాక్టర్ బి సి రాయ్ చేసుకొన్న విజ్ఞాపనలను బట్టి పశ్చిమ బెంగాలు మంత్రివర్గాన్ని విస్తరించడంగురించి వర్కింగు కమిటీ వారు నిర్ణయాలు చేస్తారట. డాక్టర్ బి. సి రాయ్‌తో తానుచేసిన ప్రసంగంగురించి ప్రధాని పండిట్ నెహ్రూ వర్కింగు కమిటీకి నివేదిస్తారట

బెంగాలు కాంగ్రెసు గొడవలను సరిచేయడానికిగాను ఉభయపోటీ కాంగ్రెస్ వర్గాలవారితోనూ ఢిల్లీలో తానుచేసిన చర్చలనుగురించి కాంగ్రెసు ప్రధానకార్యదర్శులు కళా వెంకటరావు, శంకరరావు దేవులు చెప్పవచ్చును.

మద్రాసు మంత్రుల సమస్యగురించి మద్రాసు ప్రధాని కుమారస్వామిరాజా పంపిన నివేదికను ఉపసంఘ సభ్యులు ముగ్గురూ పరిశీలిస్తున్నారు. దీనిని గురించి కూడా వర్కింగుకమిటీ చర్చించవచ్చు.

ప్రివీ కౌన్సిలుకు వెళ్లే కేసులలో గాడ్సే అప్పీలే ఆఖరుది

లండన్, సెప్టెంబరు 15 మహాత్మాగాంధిహత్యాభియోగంలో శిక్షితులైనవారు అప్పీలు నిమిత్తము పెట్టుకొన్న పిటీషనుతో ఇండియానుంచి లండన్‌కుపోయే అప్పీలు పిటీషనులు అంతమైపోతాయి

ఇప్పుడు ఈఅప్పీలు విషయంలో ప్రివీ కౌన్సిలువారు దీన్ని ఆమోదించినా, నిరాకరణమాత్రం ఇండియాలోనే జరుగుతుందని లండన్ న్యాయవాదులు భావిస్తున్నారు.

భారత రాజ్యాంగ పరిషత్తులో ప్రివీ కౌన్సిలుకు ఇకముందునుంచి ఎటువంటి అప్పీళ్లు పోయేందుకు వీలులేదని చెప్పే బిల్లుగూర్చి చర్చ జరుగుతోంది గాబట్టి లండన్‌లోని న్యాయమూర్తులు, ఆ సలహా అప్పీలును తొడిమలోనే తుంచివేయవచ్చునని, ఆదీకాకుండా ఈఅప్పీలు విషయంలో తాము బ్రిటిషు రాజరికంవారిని దీన్ని ఆమోదించవలసిందిగా సలహా నివ్వడం భావ్యంకాదని గూడా వారు అభిప్రాయపడుతున్నారని గూడా తెలుస్తున్నది. పిరుగునుక ఈ అప్పీలు పిటీషనును నిరాకరించారాఅంటే ఇక లండన్ మీద ఆశలను గాడ్సే ప్రభృతులు వదలుకోవలసిందే.

ఈ పిటీషనును గ్రహించాలా? వద్దా? అనే విచారణ లండన్‌లో అక్టోబరు ప్రథమ పక్షం ద్వితీయపాదంలోగాని

(4-వ పేజీ చూడుడు)

స్వరాష్ట్రాన్ని స్వదేశాన్ని బాగుచేసుకొంటూ విశ్వకల్యాణానికై ఆంధ్ర వైజ్ఞానికులు నాయకత్వంవహించాలి

కాళేశ్వర్రావుగారి స్వాగతోపన్యాసం

విజయవాడ, సెప్టెంబరు 17.

మన భారతదేశమునకు స్వతంత్రము లభించిన పిమ్మట మద్రాసు ప్రజా ప్రభుత్వమువారు తెనుగుభాషకు ఆస్థానకవిగా ఎన్నుకొన్న యొక మహాకవిని పూజించుటకును, ఈ సుసమయమున మన ఆంధ్ర వాఙ్మయముయొక్క కళలయొక్క ప్రస్తుత విశేషమును గుర్తించి భావి అభివృద్ధికి నలయు దోహదము నిచ్చుటకును, అభిలాంధ్ర దేశమునుండియు మీరెల్లరును మా విజయవాడకు విచ్చేసియున్నారు మీకందరకును అహ్వాన సంఘ పక్షమున హృదయపూర్వక స్వాగత మిచ్చుచున్నాను

పవిత్ర కృష్ణవేణీతీరమున, విజయుడు తపంబొనరించిన ఇంద్రకీలాద్రియొక్క చల్లని నీడలలో, దుర్గామహాక్షేత్ర కటాక్షవీక్షణప్రసారములక్రింద మనమిపుడు సమావేశమైనాము విజయవాడగైర్లయొక్కయు రోడ్లయొక్కయు, కాలవల యొక్కయు కూడలియై విశాలాంధ్ర దేశమునకు సైస్థిక ముగ కేంద్రమై అతివేగముగా సర్వతోముఖాభివృద్ధి గాంచుచున్న నగరరాజము భరతవర్షముయొక్క విశేష భాగము అయిదు వందల సంవత్సరముల ఆంధ్ర సామ్రాజ్యాధీశులచేపాలింపబడిన శాలమున కృష్ణాప్రవంతి కావలి యొడ్డున నున్న అమరావతి, ఈనలయొడ్డునన్న విజయవాడ, రెండు నగరములును కలసి యొకే మహానగరముగాను, ఆంధ్ర రాజధానిగాను విలసిల్లెనని చరిత్రకారులు వ్రాసియున్నారు. తూర్పు చాళుక్యులు ఆంధ్ర సామ్రాజ్యము నేలినకాలమున కొన్ని శతాబ్దములు వారికి విజయవాడ రాజధానిగా నుండెను ఆ రోజులలో ప్రఖ్యాతవంతుడైన మాధవ వర్మయొక్క ధర్మదీక్షాపరాయణత్వ గాథ లేపాక్షి చిత్రములలో కడు మనోహరముగా చిత్రించబడినది. విజయనగర సామ్రాజ్యాధీశులకు శ్రీ కృష్ణదేవరాయులు విజయవాడవద్ద జరిగిన గొప్ప యుద్ధములో శత్రులు నోడించి కనకదుర్గను సేవించి తన

5 వ పేజీ చూడుడు

గంటల పంచాంగం

విరోధి సం॥ భాద్రపద బ॥ నవమి 1949 సం॥ సెప్టెం॥ 17 శనివారం

శ॥ నవమి వ॥8-17 తెల్లవారి వ 10-35 వర్జ్యం రా 10-29 ల 12-5 కు.

బ॥ దశమి సెప్టెం 18 ఆదివారం

ఆ॥ దశమి ఉ 7 30 వుప వ 10-23 వర్జ్యం సా 6-4 ల 7-36 కు

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ భాద్రపద బ॥ నవమి శనివారం

ఆస్థానకవి శ్రీ వేంకటశాస్త్రిగారు

"సుకృతాత్ములు, రససిద్ధులు, సుకవీంద్రులు" శ్రీ చెల్లపిల్ల వేంకటశాస్త్రిగారు ఎనుబది సంవత్సరముల వృద్ధ వయస్కులు కృశించిన జీర్ణశరీరులు. కాని వారి సాహిత్యసేవ యీడులేని నవయౌవనోత్సాహ భరితమై శోభించుచున్నది. వారియం దుజ్వలించిన రసోద్దీపన వారి పూర్వజన్మ సుకృత విశేషమనక తప్పదు. సుకృతాత్ములనుట నిస్సంశయము సాధనావశమైన ఉభయభాషా పాండిత్య ప్రభావము వారి సహజ రసపిపాసను తీర్చిదిద్ది వారికి రససిద్ధి నొసంగినది వార్ధకమునైన ధిక్కరింపగల ఆత్మతేజము నొసంగినది కవిత్వము చెప్పుట కడు కష్టకార్యమని వెఱచెడి పిరికి యువకులనందరిని, భ్రమర కీట న్యాయమున తన సాంగత్య మహిమామాత్రముననే, కవికిశోరములుగా నొనర్చెను భోజరాజు సముఖమున చేరినవాడు కవిత్వము చెప్ప నేర్చినరీతిగా, శ్రీ చెల్లపిల్ల వెంకటశాస్త్రిగారి దరిజేరిన యువకులు కవన రచనకు తూహలాయత్తచిత్తులై, "పలికించెడివారు శాస్త్రిగా"రనునట్లుగా పద్యములల్లిరి. శాస్త్రిగారినే ఉపాసనచేసి ఏకలవ్యశుశ్రూషచేసి కవిత్వ సాధనము చేసిన వారెందరో ఆంధ్రదేశమున కలరనుట కల్లకాదు.

శ్రీ వేంకటశాస్త్రిగారి కవితా మాధురి ఆంధ్రలోకమునకు పాయసముపోలె పంచిపెట్టబడెను. కావ్యము రసాత్మకమను విషయము లోకవిదితము. కాని విశ్వశ్రేయమును చేకూర్చునది కావ్యమను విషయమును వేంకటశాస్త్రిగారి రచనలు వేనోళ్ళ వచించుచున్నవి వారిది సర్వజన సుబోధకమైనశైలి ప్రజాహృదయమునకు సుబోధకమగు తేటతెనుగు పదముల ద్రాక్షాపాకము వారిది పాండిత్య ప్రకర్షకై పెనగులాడి బూజుపట్టి తేజోవిహీనమైన పదముల వాడుకయను వేడుక వారికెన్నడును లేదు ప్రజాసామాన్యమును రంజింపజేయగల్గినదే ప్రశస్తమైన రచన యని వారి యభిమతము. తొల్దొల్త వారి కవిత్వము ప్రభువుల యాస్థానములందు చిందులు త్రొక్కినప్పుడు కూడ, వారి పద్యములు ఆంధ్ర సాహిత్యమునందొక నూతనోద్యమ ప్రతిపాదకములయ్యెను. వ్యావహారికములైనట్టియు, పూర్వకవి ప్రయోగములు కానట్టియు పెక్కుమాటలను గ్రాంధికవాదులకు ఈసెపోటులవలె ప్రయోగించిన శ్రీ శాస్త్రిగారు ఆంధ్ర సాహిత్యమున ప్రజారాజ్యమును ప్రతిష్ఠించిరని చెప్పవచ్చును. ప్రజానీక ప్రయోజనకరమైనదే సాహిత్యమని గ్రహించిన పండితుల శ్రీ శాస్త్రిగారు అందువల్ల ప్రజానీకము వారిని పూజించినది. నేటి ప్రజాప్రభుత్వ పీఠమునకు వారు ఆస్థానకవులగుట వారి ప్రజాహిత జీవిత తపస్సిద్ధియనుట తథ్యము.

ఆంధ్ర సాహిత్యమునకు గల విశిష్ట వైభవము ఇట్టి మహనీయులు కష్టించి కృషిచేసి ఓలిన్ గాపించి యొసంగు మేల్మి బంగరు తీగెలనదగు దివ్యపద నవ్యరాసుల వలన లభించినది. బక్క చిక్కిన బడుగు దేహముదాల్చిన యీ రససిద్ధుడు, యీ సాహితీ కర్షకుడు అరువదియేండ్లుగా చేబట్టిన హలమువంటి కలమును విడువక పత్రికలకు వ్రాసియిచ్చెడి వచన రచనలు వారి సరస్వతీపూజా ప్రసాదమువలె పాఠకలోకము స్వీకరించి యారగించుచున్నది.

అష్టావధానములు, శతావధానములు, ఆశుకవిత్వప్రదర్శనము అవలీలగా అనేకపర్యాయములు చేసియుండియు, అట్టి ప్రజ్ఞావిశేషము, కలవీరే అట్టి కవితాకాలక్షేపములు సాధకులకుగాని, సదస్యులకుగాని శ్రేయస్కరములు కావని యుద్ఘాటించిరి శతావధానముల బ్రశస్తిగాంచిన వీరే శతావధానముల కీలెలుగుసీమను స్వస్తిచెప్పిరనక తప్పదు శాస్త్రిగారు యథార్థవాది యనుటకిదే తార్కాణము.

ఇట్టి నిష్కపటవాదిని, నిరుపమాన ప్రజ్ఞావంతుని, నిరంతర సాహితీ సేవాతత్పరుని ప్రభువులు, పండిత పరిషత్తులు సత్కరించి సన్మానించుటయే గాక ఆంధ్ర విశ్వకళా పరిషత్తు "కళాప్రపూర్ణ" యను బిరుదును గురుదక్షిణగా నొసంగెను.

"ప్రకట కవీంద్రు లేస్వపతి పజ్జను, నిర్ధనులై చరింతు, రా వికృతపుజాడ్యమాదొరది, విత్తము లేకయె వారు పూజ్య, లంధక జనదూషితంబులు ఘనంబులుగావె యమూల్య రత్నములే" ఇట్టి మహాకవులను పూజించుటయును, పోషించుటయును ప్రభుత్వధర్మము ఇట్టి మహాకవుల నాదరించి సత్కరించుట తమ కర్తవ్యమని మన రాష్ట్ర ప్రభుత్వము ఆస్థానకవి స్థాయినొసంగినది ఆంధ్రసాహిత్యమున కొక అమూల్య రత్నమని శ్రీ వేంకటశాస్త్రిగారి కీ నూత్న గౌరవస్థానము నొసంగినది మన ప్రభుత్వ మీ రీతిగ తన పరువు ప్రతిష్ఠలను గాపాడుకొనగల్గినది

ఈ ఆస్థానకవి గౌరవ లాంఛన ప్రదాన సందర్భమున శ్రీ శాస్త్రిగారిని మేముకూడ అభినందించుచు వారికి పరమేశ్వరుడు చిరాయురారోగ్య శ్రీలనొసంగి బ్రోచుగాక యని ప్రార్థించుచున్నాము

'కాంగ్రెసువారు పౌర స్వాతంత్ర్యసంఘాలలో జేరడం తగదు'

డాక్టరు పట్టాభి అభిప్రాయం

పాట్నా, సెప్టెంబరు 16 కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు కాంగ్రెసువారు పౌరస్వాతంత్ర్య సంఘాలలో జేరడం మంచిదికాదనే అభిప్రాయం ప్రకటించారు కాంగ్రెసే ప్రభుత్వము నడిపిస్తూన్నందున్న ఇది అనవసరమని ఆయన అభిప్రాయపడ్డారు

బీహారు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘానికి పంపిన ఒక ఉత్తరువులో వారు కాంగ్రెసువర్గాలు పౌరస్వాతంత్ర్యాలను ప్రధానంగా చూసుకోవాలనీ, ఆ విషయంలో లోటుపాట్లేమున్నా ఉంటే కాంగ్రెసు సంస్థకే తెలియజెయ్యాలనీ అన్నారు మరి ఒకసంస్థద్వారా ఈలోటుపాటులు ప్రకటించడం తప్పనికూడా పైఉత్తరువు ఉన్నది

కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికలు

పోటీజరిగిన స్థానాల ఫలితాలు

విజయవాడ, సెప్టెంబరు 15 కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికలలో ఇంతవరకు నాలుగు ఫిర్కాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందినట్లు వార్తవచ్చినది పుయ్యూరు ఫిర్కాలో కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికకు నిలచి కాకాని వెంకటరత్నంగారు గెలుపొందారు వీరికి 6728 ఓట్లు వచ్చినవి వీరితో పోటిచేసి ఓడిపోయిన జడ్డి శోభనాద్రిగార్కి (స్వతంత్ర) 4749 ఓట్లువచ్చినవి కపిలేశ్వరం ఫిర్కాలో కాంగ్రెస్ అభ్యర్థి తాతానేని సుబ్బయ్యగార్కి 4768 ఓట్లు, వీరితో పోటీచేసి ఓడిపోయిన యార్లగడ్డ వెంకటకృష్ణశాస్త్రిగార్కి (స్వతంత్ర) 3222 ఓట్లు వచ్చినవి తిరువూరు ఫిర్కాలో కాంగ్రెస్ అభ్యర్థి వెంకట సుబ్బయ్యగారు గెలుపొందారు వీరికి 3595 ఓట్లు వచ్చినవి పోటీచేసి ఓడిపోయిన కంచిబాలయ్య (స్వతంత్ర) గారికి 148 ఓట్లు వచ్చినవి. డిపాజిటు పోయినది హరిజన రిజర్వుడు స్థానమునకు పోటీచేసి కాంగ్రెసుఅభ్యర్థి వరదాసి గెలుపొందెను వీరికి 3496ఓట్లు,పోటీచేసిన భిక్షావతికి 168 ఓట్లు వచ్చినవి డిపాజిట్ పోయినది మైలవరం ఫిర్కాలో పోలింగ్ ముగిసినది ఓట్లు లెక్కింపబడుచున్నవి

కాంగ్రెస్ అభ్యర్థి వెల్తురుమిల్లి వెంకటేశ్వరరావు హరిజన రిజర్వు స్థానమునకు చేతిపూడి వెంకటరత్నదాస్ గారలకు విశేషముగా ఓట్లు వచ్చినట్లు తెలియుచున్నది. వీరితో పోటీచేసిన వారు ఈదంపాటి అప్పలాచార్యులు, (స్వతంత్ర) హరిజన రిజర్వు స్థానమునకు తిరువెంకటదాసు (స్వతంత్ర)గారలు

తూర్పుకృష్ణా జిల్లాలో కాంగ్రెసు విజయం

'ఆంధ్రపత్రిక' నుచిలీపట్నం విలేఖరి ఇట్లువ్రాసెను బందరుఫిర్కాలో స్వతంత్ర అభ్యర్థి కొలుకుల పెదబసయ్య గెల్చెను కాంగ్రెసు అభ్యర్థి అడుసుమిల్లి వెంకటకృష్ణరావు 455 ఓట్లు తేడాతో ఓడిపోయెను నందమూరు ఫిర్కాలో కాంగ్రెసు అభ్యర్థి మన్నెం పురుషోత్తం గెల్చెను

చల్లపల్లి ఫిర్కాలో కాంగ్రెస్ అభ్యర్థి గొర్రిపాటి వెంకటసుబ్బయ్య గెల్చిరి కోడూరు ఫిర్కా సాధారణ స్థానానికి బాదర్ల నాగన్న ముస్లిం రిజర్వుస్థానానికి షేక్ మస్తాన్ ఎన్నికయిరి ఈ ఇద్దరూ కాంగ్రెస్ అభ్యర్థులే కాజఫిర్కాలో కాంగ్రెస్ అభ్యర్థి పునుగొట్ల వెంకటసీతారామాంజనేయులు గెల్చెను కైకలూరుఫిర్కా సాధారణస్థానానికి, హరిజన స్థానానికి స్వతంత్ర అభ్యర్థులయిన నంబూరి తిరుపతిరాజు, గరికిముక్కల ఆశీర్వాదం ఎన్నికయిరి గూడూరు ఫిర్కానుండి కాంగ్రెస్ అభ్యర్థి బూరగడ్డ నాగేశ్వరరావు ఎన్నికఅయ్యెను

ఇంకా 4 స్థానాల ఫలితాలు తెలియవలసి వున్నది ఇంతవరకూ జిల్లాబోర్డుకు తూర్పు కృష్ణాలోగల 25 స్థానములలో, పోటీలేనివాటితో సహా, 18 కాంగ్రెసుకు లభించినవి 3 స్వతంత్ర అభ్యర్థులకు లభించినవి.

'ఆంధ్రపత్రిక' గుడివాడ విలేఖరి ఇట్లు వ్రాసెను కృష్ణాజిల్లాబోర్డుకు గుడివాడ తాలూకానుండి గల 7 స్థానాలలో 4 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండానే ఎన్నికయిరి మిగతా 3 స్థానాలకు 14 న ఎన్నికలు జరిగి, 15 16 తేదీలలో ఓట్లు లెక్కింపు జరిగెను ఈ 3 స్థానములూ కూడా కాంగ్రెసుకే లభించినవి గుడివాడ ఫిర్కాలో అడుసుమిల్లి సుబ్రహ్మణేశ్వరరావు, గుడ్లవల్లేరు ఫిర్కాలో పామర్రెడ్డి వెంకట సుబ్బారావురెడ్డి పామర్రు ఫిర్కాలో కామినేని గోపాలకృష్ణయ్య గెల్చిరి గుడ్లవల్లేరు ఫిర్కాలో కాంగ్రెసు అభ్యర్థితో పోటీచేసిన త్రిపురేని నాగభూషణమునకు 394 ఓట్లు మాత్రమేవచ్చి, డిపాజిట్టుకూడ పోయెను

కర్నూలులో కాంగ్రెస్ విజయం

కర్నూలు, సెప్టెంబరు 16 ఈ జిల్లాబోర్డు 52 స్థానాలలో 32 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకనే ఎన్నికయిరి మిగతా 20 స్థానములకు మొన్న ఎన్నిక జరిగెను నిన్న ఓట్లు లెక్కపెట్ట నారంభించిరి ఇంతవరకూ 9 స్థానాల ఫలితాలు తెలిసినవి వీటిలో 7 కాంగ్రెసుకు 2 స్వతంత్రులకు లభించినవి ఆదోని ఫిర్కాలకు ఈ దిగువవారు ఎన్నికయిరి

పోరవకల్లు-బి స్వామిరెడ్డి (స్వ), నందికొట్కూరు-సి రామలింగేశ్వరరెడ్డి(స్వ) చిన్నటేకూరు-సా స్థానానికి పెదకిరారెడ్డి (కాం), ముస్థానానికి పిరాజుద్దీన్ (కాం), ఉల్చాల-సర్ పదాశివరెడ్డి(కాం) ప్రాతకోట-పి వెంకటకృష్ణారెడ్డి (కాం), ప్రత్తికొండ-కె పురుషోత్తం (కాం), పెదవడుగూరు-ఎం తిమ్మారెడ్డి (కాం), కృష్ణగిరి-కె ఇ మదన్న (కాం)

మధుర సమీపంలో పోలీసులపై బాంబులు

సబిన్ స్పెక్టరుకు తీవ్రగాయాలు

మధుర, సెప్టెంబరు 16 రామనాథపురం జిల్లాలో స్వతంత్రతనుకున్న పోలీసుదళంపై దుండగులు కొండయాతరాత్రి నాటుబాంబులను విసరినందున ఒకపోలీసు అధికారి తీవ్రంగా గాయపడ్డాడు

చేతిలో ఆయుధ మేమీలేని ఒక సబిన్ స్పెక్టరు, నలుగురు సాయుధకాన్స్టేబిల్సు గతరాత్రి నగరపు తూర్పుభాగంలో జీపుకారులో గస్తీతిరుగుచుండగా ముగ్గురు దుండగులు చేతిలో సంచులతో అటువైపు వచ్చారు. పోలీసులు ప్రశ్నించగా ఒకడు కాలికి బుద్ధిచెప్పాడు మిగతాయిద్దరు వనక్కివెళ్ళి, జీపుముందుకు ఒకబాంబును విసిరారు అదిబ్రద్దలై పెద్దధ్వని చేసింది దానిపై పోలీసులు వారినితరిమారు వారు మామిడిపాదలలోనికి పరుగెత్తి మరొకబాంబునువిసిరి పారిపోయారు సబిన్స్పెక్టరు మోకాలిమీద బాగాదెబ్బలు తగిలినవి అతనిని ఆస్పత్రికి చేర్చారు

దేశీయవైద్యంలో బి. ఐ. ఎం. డిగ్రీ

మద్రాస్ విశ్వవిద్యాలయంలో క్రొత్త తరగతులు

మదరాసు, సెప్టెంబరు 16 మదరాసు విశ్వవిద్యాలయమునందు 1950-51 నుండి దేశీయవైద్యం రెండేండ్ల విద్యాతరగతులు ప్రారంభించి, బి ఐ ఎం డిగ్రీ పరీక్ష ఏర్పాటుచేయుటకు అకడమికు కౌన్సిలు వారు నిన్నటి సభలో తీర్మానించిరి దీనికి సిలబసు వచ్చే సభలో చర్చింపబడును కె బాలసుబ్రహ్మణ్యం గారు తీర్మానాన్ని ప్రతిపాదించిరి

స్వచ్ఛమయిన దేశీయవైద్య బోధనా విధానము నిర్ణయించువరకు యీవిషయం వాయిదావేసి, సిండికేటు విచారణకు పంపాలని పి వి చెరియనుగారు ప్రతిపాదించిన సవరణ 62-78 వోట్లతో ఓడిపోయినది. 48 గురు తటస్థులుగ నుండిరి

ఈ డిగ్రీ పరీక్షకు పదవ విద్యార్థులు, ఇంటరుపరీక్ష ప్యాసయి, రెండేండ్లు ఆగకుండా దేశీయ వైద్యకళాశాలయందు పదివినవారుగ నుండవలెనని నిర్ణయించబడెను

పాంఫైకి వెళ్లే 6 సరఫరా నౌకల ముంపు

హాంకాంగ్, సెప్టెంబరు 15 చైనా జాతీయ ప్రభుత్వం ప్రయోగించిన దిగ్బంధమును ధిక్కరించి పాంఫైకు సరుకులను తీసుకుపోతున్న ఒక మోటారునౌకను, 5 చిన్న నౌకలను జాతీయప్రభుత్వ యుద్ధనౌక ఒకటి ఎదుర్కొని ముంచివేసినట్లు ఫార్మోజానుండి ఒకవార్త వచ్చినది దిగ్బంధమును నిర్లక్ష్యంచేసే వర్తకులందరికీ ఇది తీవ్ర హెచ్చరిక అని జాతీయ ప్రభుత్వాధికారులు అన్నారు చిన్న నౌకలు ఉప్పును, గోధుమపిండిని తీసుకుపోతున్నవట

అనంతపురం

అనంతపురం, సెప్టెంబర్ 15 ఈ జిల్లాబోర్డునకు పోటిలేక ఎన్నుకోబడిన 23 మందినాక, మిగత స్థానములకు నిన్నటి దినం ఎన్నికలు జరిగినవి అన్ని ఫిర్కాలలోను తీవ్రమగు ప్రచారము జరిగినది

అనంతపురం తాలూకాలో 4 ఫిర్కాలకు ఈ క్రిందివిధముగ ఫలితము తేలినది

అనంతపురం బి లక్ష్మన్న (స్వ) బుక్కచర్ల ఈశ్వరరెడ్డి (స్వ) ఆత్మకూరు గుంటూరు సుబ్బరాయుడు (కాం) శింగనమల సాస్థానానికి రాజశేఖరరెడ్డి (కాం) ముస్థానానికి మరిముద్దీన్ (స్వ) గెలుపొందిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కాంగ్రెసు పార్టీకి దరఖాస్తుపెట్టుకొనివారు నిర్ణయించనందున కాంగ్రెసు వారితో పోటీచేసిరి

గుత్తిఫిర్కా

గుత్తిఫిర్కానుండి స్వతంత్ర అభ్యర్థి కృష్ణమూర్తిరావు గెల్చెను, కాంగ్రెసు అభ్యర్థి వెంకటరెడ్డి ఓడిపోయెను

కావలిఫిర్కా

నెల్లూరు జిల్లాబోర్డుకు కావలిఫిర్కా నుండి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరి సుబ్బరామయ్యగారు గెల్చిరి

మదుర జిల్లాబోర్డుకు ఎన్నికైన శ్రీమతి వేలమ్మాళ్ హఠాన్మరణం

మధుర, సెప్టెంబర్ 15 ఈమధ్య జరిగిన మధుర జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు టికెట్టు మీద ఎన్నికయిన శ్రీమతి వేలమ్మాళ్ గారు పెరియకులం లోని స్వగృహం వద్ద ఇక్కడకు వస్తున్నదని ఆమె మృతికి కారణం తెలియరాదు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

ప్రభుత్వానికి వ్యక్తులను నిర్బంధించే అధికారం

రాజ్యాంగపరిషత్తు చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 కొన్ని కొన్ని పరిస్థితులలో వ్యక్తులను నిర్బంధించి ఉంచే అధికారాన్ని ప్రభుత్వానికిస్తున్న నూతన రాజ్యాంగపు 15 ఎ సూత్రాన్ని రాజ్యాంగ పరిషత్తు నేడు ఆమోదించింది డా॥ అంబేద్కర్ నేటి ఉదయం ప్రతిపాదించిన సవరణలు మినహా మిగిలినవన్నీ తోసివేయబడినవి

సబార్డినేట్ జుడిషల్ సర్వీసుకానికి సంబంధించిన 209 (ఎ) సూత్రాన్ని కూడా పరిషత్తు ఆమోదించి, అండమాన్, నికోబార్ ద్వీపాలనూ, షెడ్యూల్‌లో చెప్పబడని తదితర ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన 215 వ సూత్రంపై చర్చను ప్రారంభించినది

జస్టిస్ రాయ్ కపూర్ మాట్లాడుతూ నూతన రాజ్యాంగంలో మొదటినుంచీ కనిపిస్తున్న సంస్కరణ స్వతంత్రతధోరణి ఈ సూత్రంలోకూడా కనిపిస్తున్నదనీ అన్నాడు సభ్యులు తాము చెనుక డిటెన్యూలుగా ఉన్నప్పటి సంగతులను మరచిపోకూడదనీ, డిటెన్యూల కేసులను కనీసం మూడు నెలలకో, లేక 6 నెలలకో ఒకసారి విధిగా పరిశీలిస్తూ ఉండటం అవసరమని ఆయన సూచించాడు

ప్రతి డిటెన్యూకీ, తన నిర్బంధాజ్ఞమీద ఒక అప్పీలు చేసుకునే అధికారం ఉండాలని పండిత ఠాకూర్‌దాస్ భార్గవా నిన్న చేసిన సూచనను అనంతశయనం అయ్యంగారు సమర్థించి, వ్యక్తియొక్క భద్రతను ఒక్క అధికారి నిర్ణయానికి వదలివేయటం భావ్యంకాదని అన్నాడు ప్రస్తుతపు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ అస్థిరక్షణకేకాని వ్యక్తి రక్షణకై కాదనీ, బ్రిటిష్‌వారు వ్యక్తులకన్నా ఆస్తులకే ఎక్కువ విలువ ఇచ్చారనీ ఆయన అన్నాడు అప్పుడప్పుడూ నియమంగా డిటెన్యూల కేసులను పరిశీలించాలన్న కపూర్ సూచనను ఆయన సమర్థించాడు వ్యక్తిని నిర్బంధించిఉంచే గరిష్ఠకాలం 2 సం॥లని నిర్ణయించమని ఆయన సూచించాడు

మహావీర్ త్యాగి మాట్లాడుతూ ఈ సూత్రం ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉన్నదనీ, డా॥ అంబేద్కర్ తో సహా రాజ్యాంగరచనా సంఘానికి జైలు అనుభవం ఉంటే ఎంతో బాగుండేదని అన్నాడు.

పాట్నా హైకోర్టు న్యాయాధిపతిగా పనిచేసిఉన్న డా॥ పి. కె. సేన్, డిటెన్యూకి అతన్నే కారణంమీద నిర్బంధిస్తున్నారో తెలియజేయాలని బ్లాంకెట్ చెంద్ ప్రతిపాదించిన సవరణను బలపరచాడు వ్యక్తి అరెస్టు అయిన తక్షణం అతని వ్యవహారాన్ని సలహా సంఘానికి ప్రతిపాదించాలని ఆయన అన్నాడు కొన్నికొన్ని సందర్భాలలో ప్రాథమిక హక్కులు భంగపడినట్లు కనిపించినా అవాంతర పరిస్థితుల దృష్టిలో వాటిని గ్రహించాలని ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశాడు.

విచారణ లేకుండా వ్యక్తిని నిర్బంధించి ఉంచే కాలానికి ఒక పరిమితి ఉండాలని పండిత మంజ్రా వాదించాడు జపాన్, అమెరికాల రాజ్యాంగాలు ప్రజలకు ఇచ్చిన స్వేచ్ఛను కూడా ఈ రాజ్యాంగం ఇవ్వటం లేదని ఆయన అన్నాడు బి ఎన్ రావు ఈ విషయంగానే ప్రసంగించాడు

శ్రీమతి దుర్గాబాయి ముసాయిదా సూత్రాన్ని సమర్థిస్తూ అనాంతర పరిస్థితులలో ప్రభుత్వం వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అతిక్రమించవచ్చునని, ప్రభుత్వం ప్రజలందరి స్వాతంత్ర్యాన్ని కాపాడటానికే ఉన్నదనీ వాదించినది ప్రభుత్వానికి వ్యక్తులను నిర్బంధించే అధికారం శాంతిభద్రతలు భంగపడిన పరిస్థితులలోనే ఇవ్వబడినదనీ, ఉదాహరణకు దక్షిణదేశంలో సంఘనిరోధులు అరాచకము కలిగిస్తున్న పరిస్థితిని తీసుకోవచ్చునని ఆమె అన్నది

నిర్బంధించబడిన వ్యక్తులు తమతరఫున వాదించుకొనటానికి సలహాసంఘం ఎదటికి వ్యక్తిగతంగావచ్చే అవకాశం ఇవ్వాలని శ్రీమతి పూర్ణిమాబెనర్జీ చేసిన ప్రతిపాదనను ఈమె సమర్థించినది

అంబేద్కర్ సవరణలు

ఇంతలో డా॥ అంబేద్కర్ జోక్యం కలిగించుకొని చర్చలోవచ్చిన విమర్శలను కొన్నిటిని సమాధాన పరచటానికికొన్ని సవరణలను ప్రతిపాదించాడు సభ్యుల విమర్శలను తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఈ సూత్రాన్ని రాజ్యాంగంలో నుండి తొలగించుటకు జరిగితే రాష్ట్రశాసన సభలు, పార్లమెంటు వ్యక్తుల్ని నిర్బంధించే విషయమై ఇష్టంవచ్చిన శాసనాలు చేయగలవనీ, వాటికి ఒక మితం ఉండదనీ ఆయన హెచ్చరించాడు నిర్బంధించే అధికారాలకు సభ్యులు ప్రతికూలంగా ఉంటే, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాధికారాలను చర్చిస్తున్నప్పుడే దీనిని తొలగించి ఉండాలనినిచ్చనీ, తమ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల అధికారాలకు మరి మితి పెడుకున్నాడేకాని చెడుసేయా ప్రతిపాదించటంలేదనీ అంబేద్కర్ వాదించాడు

"భద్రతా ప్రయోజనాలకై నిర్బంధించబడినవారు కాక మిగిలిన నేరాలకై నిర్బంధించ బడినవారికి వారి నేరకారణమీద నిర్బంధిస్తున్నారో తెలియజేయాలన్న విధిలేదు గా డిటెన్యూ విషయపై ఆలియనుం ఎందుకు లేదని మీరు ప్రశ్నించవచ్చును రాష్ట్రప్రభుత్వం భద్రతా కారణాలకు నిర్బంధించేటప్పుడు నిర్బంధ కారణాలను తెలియజేయాలన్న అంశం ఒకటివున్నది అందువల్ల ఆ అంశాన్నే నేను ఇందులోచేర్చాను కిటెన్యూల కేసులను, నిర్బంధించిన మూడునెలలలోపుగా సలహాసంఘం పరిశీలించలేదు కనుక 8 నెలల కాలపరిమితి ఉచితంగానేవున్నది" అని ఆయన అన్నాడు

చక్కెర నిల్వల స్తంభన ఫలితాలు

ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబర్ 14

యు. పి. ప్రభుత్వం పంచదార నిలవలు స్తంభింపచేస్తూ ఆగస్టు 23 వ తేదీని ఉత్తరువు జారీ చేసిందనీ, దానితో దేశంలో పంచదార సమస్య ఏర్పడినదనీ, భారతప్రభుత్వం వెంటనే కలగజేసుకోకపోతే పరిస్థితి బాగా విషమించి ఉండునని ఒక ప్రభుత్వవర్గ ప్రతినిధి అన్నారు భారతప్రభుత్వం వెంటనే కలగజేసుకోకపోతే యు పి లో తప్ప దేశం అంతటా పంచదార కరువు వచ్చేదేనట

పంచదార స్తంభింప జేసేముందు భారత ప్రభుత్వం వర్తకులకు, ఉత్పత్తిదారులకు ప్రజాసామాన్యానికి ఉపయోగించేటట్టు కంట్రోళ్లు అమలు చేయాలని భావించింది

ఈ అభిప్రాయంతో భారత ప్రభుత్వం దేశంలో ఉన్న పంచదార మిల్లులోని పంచదార అంతా స్తంభించివేసింది వెంటనే అన్ని రాష్ట్రాలకు కావలసిన పంచదారే పంపకాలు ఏర్పాటు చేసింది పెద్ద వర్తకులదగ్గిర, చిల్లర వర్తకులదగ్గిర ఉన్న పంచదార జాగ్రత్తగా పంపకం జరిగేటట్లు చూడవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశించింది

ఇంతేకాక యు టం ఇల్లు చాలా రాష్ట్రాలలో పంచదార ధర పడిపోయాయట రాష్ట్ర ప్రభుత్వాలు పంచార వర్తకంలో జట్టి వ్యాపారము కంట్రాక్టులు పనికి రావని కూడా ఉత్తరువులు పంపాయని తెలుస్తున్నది

ఈ యేర్పాటుల వల్లను త్వరలో వచ్చే పెరుకు పంటల వల్లను భారత దేశంలో పంచదారకు కరువు రాబోదని భారత ప్రభుత్వ వర్గాలు అభిప్రాయ పడుతున్నారట

రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపెద్ద వర్తకులకు తమ దగ్గర ఉన్న పంచదార నియమితమైన ఖరీదులకు అమ్మాలని కూడా తాఖీదులు పంపారట.

డాలర్ చర్చలు

'మార్షల్ సహాయదేశాలన్నిటికీ వర్తింపు

అమెరికా ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 15 ఇరువల అమెరికా, కెనడా బ్రిటనుల మధ్య వాషింగ్టన్‌లో జరిగిన డాలర్ సంప్రదింపులు, ప్రాన్సుకూ, మార్షల్ సహాయాన్ని పొందుతున్న యితర దేశాలన్నిటికీ వర్తించగలవని అమెరికా ప్రభుత్వం ప్రకటించి ప్రభుత్వానికి తెలియజేసింది

అమెరికా అధ్యక్షునికి దిగుమతి సుంకాలు తగ్గించే అధికారం

వాషింగ్టన్, సెప్టెంబర్ 15 విదేశ వస్తువులపై ఉన్న దిగుమతి సుంకాలను తగ్గించే అధికారాన్ని ప్రెసిడెంట్ ట్రూమన్‌కిస్తూ అమెరికన్ కాంగ్రెస్ సెనేట్ సభ నేటిరాత్రి నిర్ణయించింది 68 రోజులు తీవ్రచర్చ జరిపినమీదట సెనేట్ సభ ప్రభుత్వం ప్రతిపాదించిన వాణిజ్యం ఒడంబడికల బిల్లు నామోదించినది అమెరికన్ పరిశ్రమను రక్షించే నిమిత్తం దిగుమతి సుంకాలకు ఒక పరిమితి స్థానం నిర్ణయించే పక్షంలో అధ్యక్షుడు దానిని కాంగ్రెసుకు సంజాయిషీ ప్రాయరిబిల్లు కన్న ప్రతిపాదించిన సవరణ వీగిపోయినది బిల్లు ప్రజా ప్రతినిధుల సభలో ఆమోదంపొంది ఉన్నది

బంగారం ధర

ద ఆఫ్రికా ప్రతిపాదన

ద్రవ్యనిధి సంఘ పరిశీలన

వాషింగ్టన్, సెప్టెంబర్, 15 బంగారు ఉత్పత్తి చేసే దేశాలు కొత్తగా ఉత్పత్తి చేసిన దానిలో సగ భాగాన్ని అంతర్జాతీయ ద్రవ్య నిధి నిర్ణయించిన ధర, ఔన్సుకి 35 డాలర్లు గా పైగా అమ్ముకొనటానికి అనుమతించ వలసినదని దక్షిణాఫ్రికా చేసిన ప్రతిపాదనను పరిశీలించవలసినదని అమెరికా చేసిన సూచనను ద్రవ్య నిధి బంగారు ప్రత్యేక సంఘం నేడు ఆమోదించినది. మొదట దక్షిణాఫ్రికా ప్రతిపాదనను అమెరికా ప్రతిఘటించగా దక్షిణాఫ్రికా దానిని ఉపసంహరించుకున్నది కాని నిన్న రాత్రి అమెరికా ఖజానా మంత్రి స్నైడర్‌తో దక్షిణాఫ్రికా ఆర్థిక మంత్రి మాలెంగా తెరచాటున జరిపిన మంతనాలవల్ల ఈ ఏర్పాటు జరిగిందని తెలుస్తున్నది

ఆంధ్రపత్రిక
సచిత్రవారపత్రిక

హైదరాబాదు విమోచన సంచిక

గోలకొండకోట వర్ణచిత్ర ముఖచిత్రముతో,

హైదరాబాదు నాయకులూ, ప్రభుత్వాధికారులూ, హైదరాబాదు చారిత్రక శిల్పవిశేషాలకూ సంబంధించిన 100 చిత్రాలతో, ప్రముఖుల వ్యాసాలతో రేపు 18-వ తేదీనాడు వెలువడును ఈ సంచికలోని కొన్ని ముఖ్యవ్యాసాలు —

హైదరాబాదులో విద్యాభివృద్ధి— మాడపాటి హనుమంతరావుగారు.

భారతదేశ సమాఖ్యలో హైదరాబాదు ఆర్థిక సమీకరణ— జాగీర్ల నిర్వాహకుడు లక్ష్మీనారాయణ గుప్తగారు

శ్రీ విద్యాభివృద్ధి— రంగమ్మ ఓబులరెడ్డిగారు

హైదరాబాదు ప్రస్తుత పరిస్థితులు—రాజ్యాంగరములు— బకరాలీ మీర్జాగారు

గిరి శిల్పాలు— ఖ్వాజా అహమ్మదుగారు (ఆర్కియాలజీ డైరెక్టరు)

స్థానములో తెలుగువిద్య — కాళోజీ నారాయణరావుగారు

స్థానంలో కర్ణాటక స్వరూపం— బూర్గుల రామకృష్ణరావుగారు.

ఆ ఘట్టం చరిత్ర, పోలీసుచర్య అక్కడ మూడన్నలచరిత్ర ఇత్యాది ఇంకా అనేక విశేషములు గలవు

వెల నాలుగణాలే.

చెళ్లపిళ్ల కవికి జేజేలు

శ్రీ తిరుపతి వేంకట కవుల కవితాపీఠ సుఘనాతన కవికులమున కాచార్య పీఠము-అవధాన విద్యకు వాదిపీఠము-అఖిలాంధ్ర విద్వన్మహాజనుల కర్చనాపీఠము-తిరుపతి, వేంకట కవులు తెనుగు వారా మూలాగ్రముగా నెఱిగిన దివ్యకవితా సంపన్నులు-కవీంద్రఘటా పంచాననులు-కీర్తికాంతా స్వయంవరులు-బాల కళానిధులు-బాలపరస్వతులు-వారిలో ద్వితీయులును, నవ్యాంధ్ర వాఙ్మయ ప్రపంచమున నగ్రగణ్యులును నగు శ్రీ చెళ్లపిళ్ల వేంకట శాస్త్రిగారు, స్వతంత్ర భారత వర్షమున, జాతీయ ప్రభుత్వము వారిచే, ప్రథమము తెనుగు భాషాశాస్త్రాన కవిగ నెన్నుకొనబడుట,- ఆంధ్రమహాజనుల మహాభాగ్య విశేషముగా నభినందింప దగినది- విశాలాంధ్రదేశమునకు కేంద్రస్థానమైన విజయవాడలో వేంకటశాస్త్రి గా రాస్థానకవి పీఠము నలంకరించుటచే, చారిత్రక ప్రసక్తిగల యీవాటిక, సారస్వత క్షేత్రపరిపాటినిబహించి మేటియశస్సు నందినది -

కామేశ్వరీ పాదసేవకుడు, కళాప్రపూర్ణుడు, కవిరాయడు నైన వేంకటశాస్త్రి పర్యుపాసనతో నాంధ్రవాఙ్మయ నిర్మాతయై అనంత శిష్య ప్రశిష్యకుల కల్పతరువులై, శతాధిక గ్రంథ కర్తయై, పరకవితా పాప్రాజ్య ధురంధరుడై "శతావధాని వేంకట శాస్త్రి" యని పేరుతో విలసిల్లు చున్నను నీ యేకైక వ్యక్తి "తిరుపతి వేంకట కవుల" యుద్దరి మూర్తి వంతము, సంస్కృతము, తెలుగువలె, సంగీతము, సాహిత్యము రీతిని, సహజ ప్రతిభా వ్యుత్పత్తుల భాతిని, నద్రసము-భావము పోలిక-శాస్త్రి స్వయమున కవివాభావ సంబంధము - నవీ నాంధ్ర వాఙ్మయమున తిరుపతి వేంకట కవుల యుగ మొక ప్రత్యేక విశిష్టత గలది, అది యొక రసవత్ ఘట్టము, ప్రశస్తమగు నాధ్యాయము.

పట్టిన దెల్లను బంగారమైనట్లుగా, ముట్టిన దెల్లను మూర్తిమంతమైనట్లుగా, చెప్పిన దెల్ల పద్యమై యుట్టి పడుచు చెళ్లపిళ్ల వారికి-పుట్టిన వంశము కవివంశము-పెట్టిన ప్రదేశములు మేటి కవితా క్షేత్రములు-చేపట్టిన కలము కవిత్వపు చెలమ. వృత్తి కవితా వృత్తి-గోచి పెట్టిన నాడె శోభల కవిత చెప్పిన చెళ్లపిళ్ల కవికి కాన్ముటేమగులవంటి కవులు శిష్యులు-కవితలో తాను తన్మయత్వము నొంది, ఇతరులను తన్మయత్వము నొందించి, "అంతా రామమయంబీ జగమంతా రామమయం" అను పట్లుగా నభినాంధ్ర దేశమును "అంతా కవనమయం బీ జగమంతా కవనమయం" అని కవితామయముగా నవ్య సృష్టి గావించిన చెళ్ళపిళ్ళ కవికి జే! జే!



శ్రీ నిడదవోలు వెంకట్రావు

అటు నన్నయ కాలమునుండి నిన్నటి వరకు వచ్ఛిన్నముగా ప్రవహించుచున్న ప్రాచీన కవితా స్రవంతికి, ఇటు నవ నవోన్మేషమైనా నాటికి నిండు కొనుచున్న నవ్యకవితా స్రోతస్సునకు నాడెమైన వంతెనను నిర్మించినవారు తిరుపతి వేంకటకవులు-ఇండ్లలోనూ, వాకిండ్లలోను, నింగ్లీషుభాషయే సంప్రదాయసిద్ధమైన దినములలో-ఆంగ్లేయ వేష భాషావ్యామోహ ప్రవాహమునసందఱును తలమున్కలైన రోజులలో-ఆంధ్ర సాహితీ విపర్యస్థ పథకమాదర్శ ప్రాయమైన పరిస్థితులలో జాతీయమగు తెనుగనాడు నుజ్జీవింపజేసి, తెనుగుకవితా సంప్రదాయములను తేటపఱచి, తెనుగు సంస్కృతిని, దిద్దితీర్చిన వారు తిరుపతి వేంకటకవులు

"కవనార్థముదయించిన" చెళ్లపిళ్ల కవి గద్యపద్యరచనల రెండింటను సిద్ధహస్తుడు గద్యయుగమని చెప్పదగిన నవ్యకాలమున "పందడార పావకమువలె పరిమిత ప్రయోజనకములగలది లేక తేటనీటివలె బహుళ ప్రయోజనకమగల" తెనుగు వ్యవహారిక భాషను, శిష్ట జనసమ్మతమగు భాషనాహరించి, గద్య రచనగావించుచున్న వేంకటశాస్త్రివర్యుని వివిధ విషయసంభరిత వ్యాసముల నాంధ్రులు నేటివఱకును చవిచూచుచున్నవారేగదా! ఆ గద్యరచనయందు తెనుగదనము, తెనుగు తలపుబళ్ళు, తెనుగు నానుళ్ళు, తొణికిసలాడుచుండును-విద్యార్థి మొదలుకొని విద్వాంసునివఱకు, పామరుడు మొదలుకొని పండితునివఱకు, సమస్తప్రజానీకము చదువుకొని యానందింపదగిన రచనావిశేషము నిండారుచుండును. ఈనాడు ప్రపంచవిజ్ఞానమును ప్రచారము చేయుటకు తేటయగు తెనుగువాడుకభాష సమర్థమని గిడుగుపంతులుగారి వ్యవహారిక భాషామాత్రములకు భావ్యకారుడైనాడు వేంకటశాస్త్రి. పలుకుపలుకునను జాతి వార్తావమర్శకారణములతో సరస మృదుల హాస్యధోరణితో తెనుగుదనమొలికించుచు తేనియ లొలికించుచు, వినువారియెడళ్ళు పులకరించునట్లు చేయుగల వళ్యవాక్కు - రసవాక్కు - వేంకటశాస్త్రి గారు.

క్రాంత ప్రాతల మేలికలయికల క్రొమ్మెఱుగులు, నవ్యసాహిత్య విధులలో నానాముఖములుగా భాసించినవి. తిరుపతి వేంకట కవుల దివ్యకృతులయందే కానవచును. నానా రాజసందర్శనమున శ్రవణానందమైన వీరి యవధాన విద్య- పురాణ ప్రబంధ రచనము- ప్రాచీన సంప్రదాయకరములు- రసవత్ఖండ కావ్యరచన- నాటకరచన, స్వీయచరిత్రరచన - వ్యాసధార (వివరణములు - దేశకాల పాత్రానుగుణ్యమైన - జాతీయ కవితారచన నవీన సంప్రదాయికములు - రాజులచే మర్యాదలందుట ప్రాచీన లక్షణము - ప్రజానీకముచే పూజలందుట. నవీనశాస్త్రోక్తము. కవితా విమానమెక్కి, వియద్వీథిలో విహరించు వేంకటశాస్త్రిగారికి గజారోహణ మేమి లెక్క? నేడఖిలాంధ్ర ప్రజామానస క్షేత్రములను, కవితామృతమయముగానించి, అఖండ శిష్యసందతో తులతూగుచున్న శాస్త్రిగారికై హికసంపద లేపాటివి? ప్రాచీన కవివిమానకు భరతవాక్యము, నవీన కవితకు నాందియగు తెనుగు కవితాపద్ధతిని నెలకొల్పి, వేటూరి, వేలూరి, విశ్వనాథ, సింగరి, కాటూరి- ఇత్యాది దిగ్గజములవంటి విద్వన్మహాకవులు శిష్యులుగా వెలయుచున్న వేంకటశాస్త్రి గారి, విద్యావంశము, సకలాంధ్రసాహితీ కల్పమై యాచంద్రార్కము వర్ధిల్లుగావుత- ప్రాక్తన నవీన సంస్కార సమన్వయ సంప్రతిపన్నమైన వీరి కవి గోత్రము శాఖోపశాఖలుగా విస్తరిల్లుగావుత.

"ఇతరులు ఇచ్చినవీ, తాముదరించినవీ బిరుదులు కొల్లలుగాఉన్నా వేంకటశాస్త్రిగారువాటి నన్నింటినీ వదులుకోగలిగారుగాని 'శతావధాని' అనే బిరుదును మాత్రం నేటికీ విడువలేదు. అది వారి స్వార్జితం. దానికి వారిదే గురుపీఠం" అని శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు విరోధినామసంవత్సర ఆంధ్రపత్రిక ఉగాదిసంచికలో 'తిరుపతి వేంకటకవులు' అనే శీర్షికను వ్రాసిన వ్యాసంలో చెప్పినారు.

శాస్త్రిగారి 'శతావధానం' మొదలు వారు ఆంధ్ర కవికులగురునకు గురుదేవు లగుటవరకు, 'కవి జగత్కుటుంబకుడు' అని శ్రీ వేంకటశాస్త్రిగారు ఏవిధంగా నిరూపించేదీ వేంకటేశ్వరరావు గారి సమగ్ర వ్యాసంలో చిత్రించినారు. ఈవారము శతావధాని బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారికి విజయవాడలో ఆస్థానకవి బిరుద ప్రదానోత్సవము అతి వైభవముగా జరుగుచున్నది. ఈ సందర్భమును పురస్కరించుకొని ఈ వ్యాసావళిని ప్రచురించుచున్నాము. శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు వ్రాసిన వ్యాసమునుండి ఉల్లేఖితమైన ఈ 'వ్యాసము' శ్రీ వేంకటశాస్త్రిగారి సమగ్ర పాండిత్యమును, బహుముఖమైన వారి సారస్వత సేవను వివరించుచున్నది.

ఆంధ్ర కవికులానికి గురుదేవులు : అసమాన ప్రతిభాశాలి

శతావధాని బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు

వారి 'శతావధాని' బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు అవధానప్రక్రియ అత్యద్భుతమైనది. 20, 24 గంటలు కూర్చుంటే గాని పూర్తిగాని ఈ అవధాన సభలలో మొదటి చరణం చెప్పేటప్పుడు సభ్యులంతా కలాపాగా వింటారు. ఆ పైన తతిమ్మా చరణాలు చెప్పేటప్పుడు పృచ్ఛకులలో ఎవరికంత వస్తుందో వారికైతే పరూపాల ముంటుంది గాని తక్కిన వారికి విసుగు పుట్టక తప్పదు. అట్లా విసుగు పుట్టకుండా యావత్సభనూ రంజింపజేయటం లోనే ఉన్నది ప్రజ్ఞ. అప్రజ్ఞ వేంకటశాస్త్రిగారికి వెన్నతో పెట్టిన విద్య. సభ జరుగుతున్నంతసేపూ శాస్త్రిగారు ప్రాస్తావికళ్లోకాలూ, తమ చాటువులూ చదివి వినిపిస్తూ, పరసంభాషణలు చేస్తూ సభా రంజనం చేస్తూనే ఉండేవారు. మఱి పద్యాలెలా ధారణచేసేవారో ఆ ఉపాస్యదైవానికే తెలియాలి.

వేంకటశాస్త్రిగారికి అవధానప్రక్రియ 'హేలామాత్రంగా' ఉండేది. ముఖ్యంగా అష్టావధానాలలో—వ్యస్తాక్షరీ, పుష్పగణనం, పురాణం మున్నైన భిన్న కార్యములను నిర్వర్తించవలసినపట్ల వేంకటశాస్త్రిగారి యీ ప్రజ్ఞ అతివిచిత్రంగా, అతిమానుషంగా కనపించేది. కనకనే ఆనీ బిసెంటు మొదలైన పాశ్చాత్యమేధావులు గూడ ఈ అద్భుతాన్ని దర్శించి చేతులు మోడ్చటం సంభవించింది.



బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు శతావధాని బందరు హిందూ హైస్కూలులో తెలుగుపండితుడుగా నున్నప్పుడు.

'శతావధానమైనా సహస్రావధానమైనా ఒక్కటే నాకు'

విజయనగరపథలో కాబోలు, సంపూర్ణ శతావధానమందు విజయం పొందిన పిమ్మట సభ్యులు చేసే ప్రస్తుతులు విని, "ఒకనూరేయని యేమి లెక్క" వేయి మందికైనా ధ్వనీళ్ళపల్ల అవధానం చేస్తానని ప్రతిజ్ఞ చేయటం జరిగింది. నేనీ విషయాన్ని వేంకటశాస్త్రిగారితో ఒక పర్యాయం ప్రస్తావిస్తే, నా రచ్చారు గదా, "ఔను, అందులో బడాయి ఏమీ లేదు. వేయిపద్యాలుకూడా ధారణ పట్టగల మనే ధైర్యం ఉండేది ఆ రోజుల్లో. అందులో కష్టవిశేషంకూడా లేదు. నూరు పద్యాలు చెప్పేటప్పుడు మనస్సును పది గదులుకింద విభాగించి ఒక్కొక గదిలో పదిపద్యాలు వేస్తాను. మొదటి పదిచరణాలు చెప్పినమీదట ఒక్కసారి సింహావలోకనం చేస్తే పదిచరణాలూ కనులముందు కనిపించేవి. అంతట ఆ గది మూసి వేసేవాణ్ణి ఇలా పదిగదులూ నిండిన పిమ్మట మొదటిగది తళ్ళా తెరిచి చూస్తే పదిపాదాలూ చెక్కు చెదరకుండా స్పష్టంగా కనిపించేవి రెండోచరణాలు పది పూర్తిచేసి, సింహావలోకనంచేసి ఆ గది మళ్ళా మూసివేసి, పైగదులన్నవళ్ళే వాణ్ణి. కనుక సహస్రావధానానికైనా ఇదే ప్రక్రియ. అప్పుడు ఒక్కక్కగదిలో నూరేసిపాదాలు వేసి తలుపు మూస్తాను. మొత్తం పదిగదులే అవుతాయి గనుక భయం లేదు. పది వేసినా, పాతిక వేసినా, నూరు వేసినా అవియన్నీ ఒక్కగదికిందనే లెక్క" అన్నారు. బహుకార్యముస్కుడై ఉంటూ, పరస్పరసాంకర్యం లేకుండా దేని కది సమర్థతతో నిర్వహించే నైపోలియను చక్రవర్తిలాగే ఒకరు ప్రశ్నిస్తే ఆయనకూడా "నామనస్సులో

శ్రీ కాటూరి వేంకటేశ్వర రావు

వేర్వేరు గదులున్నాయి. దేనిపని పట్టి నప్పుడు దాన్ని తెరుస్తూ ఉంటా" నన్నాడు. నిజమే. కూనవబుద్ధికి సాధ్యం కాని దంటూ ఉండదు గదా?

బిరుదులన్నింటిలోను 'శతావదాని'పైననే మమకారం

ఇతరు లిచ్చినవీ, తాము ధరించినవీ బిరుదులు కొల్లలుగా ఉన్నా వేంకటశాస్త్రిగారు వాటి నన్నిటినీ వదులుకోగలిగారు గాని 'శతావధాని' అనే బిరుదును మాత్రం నేటికీ విడువలేదు అది వారికి స్వార్జితం. దానికి వారిదే గురుపీఠం "చేసియో, చేయకో శతావధానుల మనే బిరుదు అర్జించాము మేము. బాలపాపచిన్నెవలె ఇది ఎన్నటికీ చెరిగిపో"దని చమత్కరించారు వారే ఒకచోట. తిరుపతి వేంకటకవులను శతావధాను అని చెప్పకానుటేగాని వారి పేర్లతో పనే లేకపోయింది. శతావధానులనే పేరు వారి పట్ల రూఢియైపోయింది. ఈనుకనేవారు "పేర్మి హెచ్చగ మూయేలివ యీ వధాన కవితాసామ్రాజ్యభారమ్ము" అని సగర్వంగా చెప్పికొనేవారు. నేటికీ శాస్త్రిగారు బంధువులకు వ్రాసే జాబులలోనూ, సల్లముందుపర్శిట్టు కోపం పెట్టుకొనే సేగ్లోలోనూ "వం॥ శ॥ శతావధాని" అనే సంతకం చేస్తారంటే వారు దానిని తమ పేరులో భాగంగానే వాడికొంటున్నారని ఊహించుకోవచ్చు. యూనివర్సిటీ ప్రసాదించిన 'కళాప్రపూర్ణ' బిరుదం

శతావధాని బ్రహ్మశ్రీ చెళ్లపిళ్లవేంకటశాస్త్రి జీవిత విశేషాలు: రచనలు

కళాప్రపూర్ణ, కీర్తికవీంద్ర ఘటాపంచానన త్యాది బిరుదాంకితులు శతావధాని బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకట శాస్త్రిగారు 1870 లో యానాంలో జన్మించారు. తండ్రి కామయ్య గారు. తల్లి చంద్రమ్మ గారు. వీరిది ఆంధ్ర కళింగ విఖ్యాతి గన్న పండితవంశము. వీరిమాతామహ నరసన్న గారు, 'పెద్ద కవీంద్రుడై పేరు చెందిన వారు'.

వీరు చర్ల బ్రహ్మయ శాస్త్రి గారి వద్ద పౌరాణికులమహాభాష్యాంతము. వ్యాకరణం పఠించారు. తరవాత కాశీలో కూడా విద్యాభ్యాసం చేశారు. చిన్నతనం నించీ వీరికి దివాకర్ల తిరుపతి శాస్త్రిగారితో స్నేహం కలిగింది. సహపాఠులుగా ఉన్న వీరిద్దరూ కలిసి తిరుపతి వెంకట కవులైనారు. వెంకట శాస్త్రిగారు విద్యాభ్యాస కాలంలోనే కాళీ పద్మాక్షము, శృంగార శృంగాటము మొదలయిన గీర్వాణకృతులు రచించారు.

తరవాత వీరిద్దరూ కలిసి శతావధానాలు చేసి తమ ప్రతిభా పాండిత్యాలతో పండిత పామరులను మంత్రముగ్ధులను చేశారు. అప్పటికే శతావధానాలు కొంత కొంతగా ప్రచారంలో ఉన్నా, వీరి శతావధానాలే ఆంధ్రులను ఉర్రూత

శ్రీ పిలకా గణపతిశాస్త్రి

లూగించి, మారుమూలల్లో అణిగిఉన్న ఆంధ్రకవితకు బహుళ ప్రచారం కలిగించాయి. శతావధానానికి శతవిధాశక్తి మాత్రమే కాక ఎన్నెన్నో ఇతరశక్తులుండాలి. వీరి శతావధాన ప్రతిభ డాక్టరు అనిబిసెంటుకు కూడా మహాశ్చర్యం కలిగించిందని తెలుస్తున్నది.

వెంకట శాస్త్రిగారు తిరుపతి శాస్త్రిగారితో కలిసి చేసిన నానారాజ సందర్శనంవల్ల గూడా ఇప్పటి కాలంలో అంతగా ఆదరంలేని ఆంధ్ర కవితకు విశేషాదరం కలిగినది ఆంధ్ర దేశంలోని అన్ని రాజాస్థానాలు ఈ విద్వత్కవులకు ఎదురేగి స్వాగతం ఇచ్చాయి. మహారాజులందరు ఈ కవులను గౌరవించడానికి అహమహమికతో ముందుకు వచ్చారు.

'రాజమిత్రుల మదిగాక రాజబంధువులను, కవిరాజులను, పదుపురగలట్టి కులమువారము మాకెందు కొదువలేదు! కీర్తికై రాకుమి వనస్తుతిధూప! అని

(4-వ పేజీ చూడండి)

చెళ్లపిళ్లవారి జీవిత వివరాలు

ఆరామద్రావిడ వంశీయులు

తండ్రి. కామయ్యగారు; తల్లి చంద్రమ్మగారు.

జన్మస్థానం : యానాం.

నివాసం : కడియం.

జననం : 1870, ప్రమోదూత నామసంవత్సర శ్రావణ శుద్ధ ద్వాదశీ సోమవారం.

బ్రహ్మశ్రీ చర్ల బ్రహ్మయ్య శాస్త్రిగారి శిష్యత్వంలో వ్యాకరణం చదువుకున్నారు

1933 షష్టిపూర్తి మహోత్సవం

రచనలు : పాండవజననం, పాండవోద్యోగం, పాండవ విజయం, పాండవాశ్వమేధం, పాండవరాజసూయం; పాండవప్రవాసం; ముద్రారాక్షసం; మృచ్ఛకటికం; బాలరామాయణం, ప్రభావతీ ప్రద్యుమ్నం, బుద్ధచరిత్ర; ఎఱుమహాత్మ్యం, లక్షణాపరిణయం, శ్రీనివాస విలాసం; దేవీ భాగవతం; విక్రమాంకదేవ చరిత్ర; చంద్రప్రభా చరిత్ర; పార్శ్వచరిత్ర, శిశుగ్రహం, గౌరవం; గుంటూరు సీమ; నానా రాజసందర్శనం, కథలూ గాథలు పుకరంభాసంవాదము మొదలగునవి

(4-వ పేజీ చూడండి)

అద్యతనాంధ్రకవి ప్రపంచ నిర్మాత

శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి

అద్యతనాంధ్రకవి ప్రపంచనిర్మాత,అన్న యీవాక్యం, కేవలం, శ్రీ చెళ్ళపిళ్ళ కవిరాయనికి నేడు జరుగుచున్న షష్ట్యాబ్దమహోత్సవాలను పురస్కరించుకొని, మెరమెచ్చులు పచరించే నిమిత్తం, క్రొత్తగా యిప్పుడు సేనంటున్న వాక్యం కాదు. లోగడ 'సౌందరనందం' కృతికర్తలు శాస్త్రిగారిని గురించి ఏనాడో, అలా ప్రశంసించిన మాటలు.

నిజంగా, దేశంలో నేడు వాఙ్మయ రంగస్థలికలంపెట్టివున్న రచయితలలో, శాస్త్రిగారి శిష్య సంప్రదాయంలోని వారుకాక, తదన్యులెవరూ కనపించరు. మరొక సంప్రదాయమంటూ కూడా యెక్కడా ప్రతీతిలేదు. కాకపోతే వీరి శిష్య ప్రశిష్యులే మూడు సంప్రదాయాల వారుగానీలి, ఏ తరగతి కాతరగతి, తామే శాస్త్రిగారి అనుయాయుల మనుకుంటూ

శ్రీ తెన్నేటి సూరి

వీరిలో వీరు కీచులాడుకుంటూ వున్నారు. ఉన్న రహస్యమేమంటే, శాస్త్రిగారు స్థాపించిన మహా సంప్రదాయమే ఒక మహావృక్షంగా పెరిగి, ఇలా శాఖోపశాఖలుగా విజృంభించిందిగాని యీ మూడూ, విభిన్న సంప్రదాయాలు కావు.

అయితే, శాస్త్రిగారు ఈ అద్యతన సంప్రదాయాన్ని నెలకొల్పేముందు దేశంలో మరో సంప్రదాయమేదీ వ్యాప్తిలో లేదా, వుంటే ఈ క్రొత్త దానిని యెందుకు త్రొక్కవలసి వచ్చిందీ? అనే సమస్య బయలుదేరుతుంది.

దేశానికి జానిసత్వ మెప్పుడు తటస్థించిందో నాటితో మనకున్న సర్వ సంప్రదాయములూ సర్వ నాశనమై పోయినై. అవి, అనాదిగా, ప్రజాదరణలో కాక రాజాదరణలో బ్రతుకుతూ వస్తూన్న కారణంచేత, బలవత్తరులైన దేశీయ ప్రభువులు యేనాడు నాశనమై పోవటం తటస్థించిందో నాటితోనే వీటి కన్నిటికీ కూడా మృత్యువు సంభవించింది. కృష్ణరాయల అనంతరం, శాస్త్రిగారు ప్రభవించేవరకూ, ఆంధ్ర పారస్వత రంగం దీపాలు ఊదివేసిన 'నర్తనశాల' ఈ విషయాన్ని పదే పదే వివరించివున్న కారణంగా విస్తరించటంలేదు.

నాటి రచనల్లో రసనిష్పత్తి నశించి వ్యర్థమైన జాగాడంబర భూషణ పటాటోపములతో, పదబంధాది కృత్రిమాలంకారాలతో, అంధ్రసరస్వతి ప్రాణంలేని పొలభంజికగా మారి అలా ఒక మూలపడి వుంది. దాని అనందంగాని, ప్రయోజనంగాని ప్రజాబాహుళ్య మెవ్వరికీ లభించే పావకాశం లేకపోయింది.

ఆ స్థితిలో శ్రీ వెంకటశాస్త్రిగారు 'వ్యాకరణము లాకవంశా, మహాకవులాకవంశ' అని వగారావేయించి స్వతంత్ర రచనలు వాఙ్మయరంగంలోకి దూకించి, ఆంధ్రసరస్వతికి ప్రాణప్రతిష్టచేశారు. 'కవితార్థం బుదయించినాను, అని శాస్త్రిగారు స్వోత్కర్షగా అన్నమాటలు అక్షరాల నిజం.

వారి నిరంతర సంచార కార్యక్రమంతో రాజప్రాసాదాలలో బందీగావుండే కావ్యసరస్వతిని ప్రజాబాహుళ్యాని కందజేసి ప్రజలకు పారస్వత రంగంమీద ఔత్సుక్యాన్ని కలిగించారు.

'పుడమిని యెందరో కవులు
పుట్టిరి ముట్టిరి సత్కవిత్వపున్
లొడిమలు, చెళ్లపిళ్ల కవి
తో తులతూగెడివారే? వానలో
తడియనివారు, మద్గురు, వ
ధానమృదూక్తి సురంద ధారలో
కడుగనివారు మాకెచట
కానగరాల తెల్గుదాడువన'

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు

ఆంధ్ర పారస్వతరంగానికి శ్రీ శాస్త్రిగారు చేసిన మహోపకృతిని వివరించటానికి ఈ వ్యాసాన్ని ఉద్దేశించలేదు. ఈ సంతోష సమయంలో పితృపాదుల పాదపూజకు నా నమస్సులుగా ఈ తులసీదళాన్ని సమర్పించుచున్నాను.

గతసంవత్సరం జనవరి 14న విజయవాడలో ఆంధ్రనాటక కళాపరిషత్తు సమావేశమైనప్పుడు శ్రీ వేంకటశాస్త్రిగారికి కనకాభిషేకం జరిగింది. ఆసందర్భంలో తీసిన ఫోటో.

వైజ్ఞానికమండలిలో ఇజ్రేల్ పాకిస్థాన్లకు సభ్యత్వం

రాధాకృష్ణ అధ్యక్షతన పారిసులో సమావేశం

పారిస్, సెప్టెంబరు 15. కడచిన వారాలు, ఇజ్రాయిల్, పాకిస్థాన్ ప్రభుత్వాలు, అంతర్జాతీయ వైజ్ఞానిక మండలిలో సభ్యత్వాన్ని స్వీకరించినై. ఈ రెండు దేశాల ప్రతినిధులూ, సోమవారం నాడు జరుగనున్న సర్వసభ్యి సమావేశానికి హాజరు కానున్నారని తెలుస్తున్నది. ఈ రెండు దేశాలతో కలిపి, వైజ్ఞానికమండలి సభ్యత్వం 50 శతకూ పుట్టింది. శ్రీలంక, కారియూదేశాల సభ్యత్వాన్ని గురించి వచ్చే సర్వసభ్యి సమావేశం వారు చర్చించుతారు

డా॥ రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతను, సమావేశ కార్యక్రమాన్ని తయారు చేయటానికిగాను కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యవర్గంవారు తయారుచేసిన కార్యక్రమ ప్రణాళికలో ఈక్రింద సూచన విషయాలను చేర్చారు.

1. వెనుకబడిన దేశాలకు వాంకేతిక విద్యాప్రవీణుల సహాయం
2. పంస్థ నిర్వహించిన కార్యక్రమాన్నీ గురించి డైరెక్టర్ జనరల్ నివేదిక
3. 1950 సం॥ బడ్జెట్ ప్రతిపాదనలు
4. వైజాలోని పునర్నిర్మాణ కార్యక్రమం.
5. మధ్య ప్రాచ్యంలోని గ్రీకు కాందిశీకుల సమస్య
6. ఆక్విడార్‌కు సహాయం
7. జాపాన్, జర్మనీలలో మండలి కార్యక్రమం.

పశ్చిమ జర్మనీ, ఆస్ట్రియాల సంబంధాలు

పశ్చిమరాజ్య విదేశాంగ మంత్రుల చర్చలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 15. బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాల విదేశాంగ మంత్రులు తాము కొత్తగా నెలకొల్పిన పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికీ, ఆస్ట్రియాకూ ఉండవలసిన సంబంధాలను గురించి ఈవేళ 4 గంటలసేపు చర్చించారు. రెండురోజుల నుంచి జెనివ్, ఎచిసన్‌లు ప్రపంచ సమస్యలను చర్చిస్తున్నారు. ఈ చివరిరోజున ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్‌కూడా వీరిని కలుసుకుని జర్మన్-ఆస్ట్రియన్ సంబంధాలను గురించి చర్చించారు

ఇకనుండు సంప్రదింపులు జరిపే ప్రయత్నం లేదని అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఒక ఉద్యోగి నేడు విల్లడించాడు.

సెప్టెంబర్ 22 వ తేదీన అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల ప్రతినిధులు నలుసురు న్యూయార్క్‌లో సమావేశమై ఆస్ట్రియా స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తూ శాంతి ?డం బడికను చేసుకొనటానికి అనుమతించమని ఈ ముగ్గురు విదేశాంగమంత్రులు రష్యాకు మళ్ళీ విజ్ఞప్తి చేశారని సమావేశానంతరం చేయ బడిన ఒక ప్రకటన వెల్లడిస్తున్నది. వీరు యుగోస్లావియాలోను, ఇతర బాల్కన్ దేశాలలోనూ ఇటీవల జరిగిన పరిణామాలన కూడా చర్చించారు.

కామన్వెల్తు దేశాల ఫెడరేషన్ స్థాపన?

అనదికారసభలో భారత ప్రతినిధి సూచన!

కగ్విన్‌ఇన (కెనడా), సెప్టెంబరు 15 అనధికారిత్వా ఇక్కడి జరుగుతున్న కామన్వెల్తు సమావేశంలో ఒక భారతీయ ప్రతినిధి "బ్రిటిష్ కామన్వెల్తులో ఉన్న దేశాలన్నిటినీ కలిపి ఒక అధినేతవలె పరిపాలించే ఫెడరల్ ప్రభుత్వాన్ని నెలకొల్పటానికి కామన్వెల్తు దేశాలన్నీ ప్రయత్నించాలి" అని సూచించాడు.

సమావేశం రహస్యంగా జరుగుతున్నదికనక ఈ ప్రతినిధి పేరు విల్లడికాలేదు

సహకారోద్యమ శాస్త్రజ్ఞుల సమావేశం

న్యూఢిల్లీ సెప్టెం 15 ఆసియా, మరి ప్రాచ్యముల లోని సహకారోద్యమములకు సంబంధించిన శాస్త్రజ్ఞుల సమావేశము నవంబర్‌లో అక్టోబరు 26 నుండి నవంబరు 8 వరకూ జరుపుతున్నామని వి. రా. అహార వ్యవసాయ సంఘంవారి ఢిల్లీ కార్యాలయం నేడు ప్రకటించింది.

సహకారోద్యమముల అభివృద్ధి చేయటానికి, వివిధ దేశాల మధ్య విషయ ప్రచారానికి, తర్ఫీదు సౌకర్యాలను ఏర్పాటు చేయుటానికి ఈ సమావేశంలో కొన్ని సూచనలు చేయ బడతాయని తెలుస్తున్నది

రాష్ట్రప్రధాని ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

మాత్రం అలవరచుకొన్నానుగాని చదవడం రాయడం నేర్చుకొని మహాపండితుడను. మా దక్షిణాది తెలుగువారు మాట్లాడేభాష అచ్చతెలుగు కాకుండ అచ్చ తమిళము గాకుండ ఉన్న ఒక గబ్బిలముభాష. దానికి నిదర్శనము, నేను యిప్పుడు చెప్పచున్న యీ రెండు ముక్కలనూ తమిళ లిపిలో రాసి తెలుగుధ్వనిలో చదవడము ఆ భాషకు చెందిన నేను యీ పండిత సదస్సులో పాల్గొనడం అంటే నాకే భయముగాఉన్నది. కారసారవంతమైన మీ తెలుగుమధ్య నాదక్షిణాది తెలుగు చప్పగా యుండునేమోయని నా సందేహం.

నేను ప్రధాని కావడంచేత నన్ను ఈ సభకురమ్మని ఆహ్వానించినారన్న మాట, నిజమే కాని ప్రత్యేకించి దక్షిణ తెలుగువాడైన నన్ను యీ సభలో పాల్గొనమని చెప్పడంలోకూడ కారణము లేకపోలేదు. తెలుగు భాషా సారస్వతాభివృద్ధి రంగములో దక్షిణ ప్రాంతానికికూడా ఒక ముఖ్యస్థానము లభించియున్నది. "దేశభాషలందు తెలుగు లెస్స" అని పొగడ్తగన్నది తెలుగుకిల్లి. అనాదిమంచి కవి పుంగవులైన తనబిడ్డలచేత సుప్రసిద్ధ ప్రబంధములతో కృతులతో అలంకరింపబడి రాజిల్లుచున్నది నన్నయభట్టు, తిక్కన, పోతన, శ్రీనాథుడు మున్నగు ఆంధ్రకవి పుంగవులచేత ధూపదీపనమునిడి తెలుగుతల్లి ప్రకాశించుచున్నది అంటే, పద్య సంగీత శిఖామణియైన మాదక్షిణాది త్యాగరాజులవల్ల కాగర్తనాటకములతో కృంగారింపబడి శోభిల్లుచున్నది సంగీతమయమయిన తెలుగుకు సంగీతపుటలుగు తెచ్చినాడు త్యాగరాజు. కనుక త్యాగరాజు యొక్క దక్షిణాది తెలుగువారు కాకుండ చేరినవారు అనే కారణంచేత నాకు యీ సభలో పాల్గొనటకు హక్కులేకపోలేదు.

ఇదికాక మరొక ముఖ్యకారణము గూడా ఉన్నదని అనుకొనవచ్చును ఆంధ్రభాషకు ధూపదీపముగ ఉన్న శ్రీకృష్ణదేవరాయలుచే రచింపబడిన "ఆముక్తమాల్యద" అను విష్ణుచిత్తీయం. మా రామనాథపురంజిల్లాలో ఉన్న శ్రీవిల్లిపుత్తూర్ అను దివ్యక్షేత్రముయొక్క మహాత్మ్యాన్ని కావ్యరూపంగా నిర్మించినాడు కృష్ణదేవరాయడు. ఆ ప్రబంధానికి గొప్ప తెచ్చినది కృష్ణదేవరాయునియొక్క కవితాశక్తి కాని ఆ మహాకావ్య నిర్మాణమునకు (అనగా తెనుగుభాషా సౌందర్య నిర్మాణమునకు) అవసరమైన అసలుసామగ్రిమాత్రం శ్రీవిల్లిపుత్తూరు క్షేత్రము నేను శ్రీవిల్లిపుత్తూరు మండలవాసిని గనుక, ఆరీతిగా చూస్తే తెలుగుభాషకు సంబంధించిన యీసభలో నేను పాల్గొనడములో ఒక న్యాయంకూడా ఉన్నదని నేనే సంతుష్టిపొందుతాను.

ఆంధ్ర సారస్వతాభివృద్ధికి దక్షిణాదిన అపార సంపద

ఈ సందర్భములో నేను ఒక మనవి చేయుచున్నాను. ఆంధ్ర సారస్వత అభివృద్ధికి కావలసిన సంపద యింకా కూడా మా దక్షిణ ప్రాంతములో చాలా ఉన్నది తంజావూరులో రాజులచే సమకూర్చబడిన పురాతన గ్రంథములు నిండియున్న "సరస్వతీ మహాల్" అనే భాండాగారములో ఉన్న తాటియాకుల ప్రతులు బంగారపు ముడిపదార్థముగ వెలయుచున్నది ఆంధ్రోత్తములకు అని పనికిరాని తాటియాకులు కాని తెలుగువారికి అని విలువలేని మాణిక్యములు వానిని ఆంధ్ర పండితులు, కవులు, ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు అందరు పడ్డినిమోగపరచి ఆ ప్రాతగ్రంథాలను సంస్కరించి ప్రచురించి ఆంధ్రలోకానికి అందజేయవలెను,అని నాకోరిక

ప్రభుత్వ బాధ్యత

మహాశయులారా! విదేశీయుల పరిపాలనక్రింద మనదేశము చాలా కాలముండి వీలినవారు యింగ్లీషువారు గనుక యింగ్లీషుభాషకే ప్రాముఖ్యత యిచ్చినారు. ఆ కారణముచేత మనభాషలకు ప్రాముఖ్యము లేకపోయినది. కాని స్వరాజ్యము పొందియున్న యిప్పుడు కూడా అదే పద్ధతిని అవలంబించుట అవసరము లేదు. స్వాతంత్ర్యము పొంది స్వదేశపరిపాలనలో ఉన్న మనము మన జాతీయ భాషలకు ప్రాముఖ్యత యివ్వవలెను ఆ బాధ్యత ప్రభుత్వమువారి మీదనే యున్నది. నూతన విద్యావిధానము ప్రాంతీయ భాషలలోనే నిర్మాణము కావలెనని మన ప్రభుత్వముయొక్క సిద్ధాంతము. మన రాజధానిలో ఉన్న ఒక్కొక్క ప్రాంతీయభాషలోను ఆస్థానకవులను ప్రభుత్వమువారు నియమించియున్నారు. సంస్కృతము, తెలుగు, అరవము, మళయాళము, కన్నడము యీ భాషలలో ఆస్థానకవులను నియమించినారు. తెలుగు భాషలో ఆస్థానకవి చిల్లపిల్ల వెంకటశాస్త్రిగారు ఆ గౌరవమును పొందినారు.

పూర్వం భాషలు రాజఆస్థానములలోనే పోషింపబడేవి అనగా గొప్పపండితులను, కవులను ఆస్థాన

ఆంధ్ర కవికులమునకు గురుదేవులు

(8-వ పేజీ తరువాయి)

కావిలాసం అనే గ్రంథాలు రచించారు వారు. నరసకవిగారి కవిత్వం శ్లేషయుక్త ప్రధానమే అయినా, వేంకటశాస్త్రిగారి కవిత్వానికి గురుత్వం వహించే ఘట్టాలు కొన్ని వేంకటేశ్వర విలాసంలో కనిపించుకవి ఇంకెవరు, జేళ్ళపిళ్ళ వారి యింట తెలుగు కవిత్వవాసన ఉన్నది అనేది ప్రధానాంశం. శాస్త్రిగారు చిన్నతనంలో వందలకొలదిగా పద్యకవిత్వం కూడా రచించారు.

వేంకటశాస్త్రిగారి యింట్లో నరసకవిగారు గమకూర్చిన గ్రంథభాండారం బోలెడు ఉండేది నరసకవిగారికి కడియం గ్రామకరణాలు ఏవైనా ఉపకారం చేయగలెంచి ఒకప్పుడు "తాతగారూ! మీకు కావలసినచోట కోరుకోనండి, భూమి పట్టాకు ఇప్పిస్తాను" అన్నారట. అంతట నా వెష్టిబ్రాహ్మణుడు "నాయనా! నాకు భూమి యెందుకుగాని రామాయణం ప్రతి వ్రాసిపెట్టండి, నా కదే మడిమాన్యాలు" అన్నాడట. నరసకవిగారు అంతటి అర్థతో పరుకూర్చిన గ్రంథసంచయమే వేం॥ శా॥ గారికి కవితాసరుపని తోస్తుంగి బహువారవశీయములైన ఆ గ్రంథాలు చిన్నతనానికి వారికి మంచి లక్ష్య స్థిరి పరుగ గించిపెట్టనని తెలుపుతూ శాస్త్రిగారు తెలుగుశాస్త్రాన్నాసంగం చేసినా, నేటి కవి పండితులలో ఒక్క గిడుగుపంతులు గారిని తప్పిస్తే మరి యెవ్వరికీ లేని లక్ష్యస్థానాన్ని వారికా భాండారమే పనూర్చి, భాషావివాదులలో వారి విజయులకు కారణమయిందని చెప్పవచ్చు

కాగా, "కవియై పుట్టినవాడు వెంకన" అని శాస్త్రిగారు చెప్పిన మాటలో అతిశయోక్తి ఏమీలేదు సూజమైన ఆ కవితాశక్తికి పాపిత్యం వస్తే పెట్టింది, శాస్త్రబలం దానికి తోడయింది.

స్వతంత్రప్రవృత్తి

వేంకటశాస్త్రిగారి స్వతంత్రప్రవృత్తి వారు చేసిన కృత్యాది రచనలలో మరీ స్పష్టంగా కనిపిస్తుంది ఒక్కొక్క గ్రంథంలో ఒక్కొక్కవిధంగా ఉంటుంది వారుచేసే కృత్యాది. కొన్నింట నది కృత్యంత మవుతుంది ఆశ్వాస ఆద్యంత పద్యాలలోగూడా వారెన్నో క్రొత్త త్రోవలు త్రొక్కినారు. కావ్యానికి లాంఛన ప్రాయములైన ఈ భాగాలలో మన ప్రబంధకర్తలు తమ తమ పాండిత్యాలూ, కవితాశక్తులూ ప్రదర్శిస్తూరావటంవల్ల వీటికి వల్లమాలిన ప్రాధాన్యం వచ్చింది బాహ్యాడంబరం మంటేకూ, శుష్కలాంఛనాలు చేసినూ బొత్తిగా గిట్టవు వేంకటశాస్త్రిగారికి. "ఆశ్వాసాంతపద్యాలు వ్రాయటం నా కెన్నడూ చేతకాదు" అంటూ ఉంటారు వారు. ఇంకొక విచిత్రమేమిటంటే-పాండవరాజనూయమనే గ్రంథాన్ని త్రిస్కావ్యంగా ఆరంభించి, మధ్యలో పాండ్రి పారంతో దానిని దృశ్యకావ్యంగా నడుపుతారు అది అపరూపమైన సృష్టి

శాస్త్రిగారి వచన రచనలు-శిష్టవ్యవహారానికి మేలుబంతులు

'కాశీయాత్ర' అనే రచనతో ఆరంభించి ఇప్పటికి పదియేనేళ్ళనుంచీ బళ్ళకెత్తుతున్న శాస్త్రిగారి వచన రచనలు శిష్టవ్యవహారానికి మేలుబంతులని నేనే చెప్పనక్కరలేదు. శాస్త్రిగారు చిన్నవాటి పదకవిత్వాలు అసంఖ్యాకంగా చేసినరని మున్నే చెప్పితిని ఇంకా తుమ్మెద పాటలు బొబ్బిలికథల మార్గంలో వారు చేసిన రచనలుకూడా ఉన్నవి.

వేంకటశాస్త్రిగారి యింట తెలుగుకవిత్వవాసన ఉండేదని యీవరకే చెప్పాము వారి యింట కర్మతత్పరత గాని, వేదాధ్యయనంగాని అంగిగా ఉన్నట్లు కనిపించదు. వారి తండ్రి కామయ్యగారు సత్యనిరతులైన సామాన్య గృహస్థే గాని మరే మీ పండితులు గారు శాస్త్రిగారికి చిన్నతనంలోనే కవిత్వమబ్బటంవల్ల సాహిత్యంలో కృషి చేయాలని బుద్ధిపుట్టి, ఏకపుత్రవిషయం కావటంవల్ల తలిదండ్రులకంతగా ఇష్టంలేకపోయినా పలుచోట తిరిగి, పలు పురివద్ద కావ్యనాటకాదు లభ్యసించి, తుదకు బ్రహ్మయ్యశాస్త్రిగారి వెంతకు జేరి శాస్త్రిసారంగకులుగూడా అయినారు.

చిన్నతనంనుంచీ కొంచెం గాలిపాట అలవాటు కావటమూ, నాటకాల్లో వేషాలు వేయటందాకా రావటం, బ్రహ్మి వాసంవల్ల తాంబూల దర్వణం మొదలైన వాగరికాలు అభ్యాసం కావటం, ఇవన్నీ చూస్తే, తలిదండ్రులచాటున భయభక్తులతో పెరిగే బాలురకు సుదుర్లభము లైన గకుసుదనమూ, స్వప్రయోజకత్వమూ వేం॥ శా॥ గారికి మొదటినుంచీ అలవడినట్లు కనుపిస్తుంది కనుకనే వారు గుడుకులవాసం చేసే రోజుల్లో గణపతివరశాస్త్రులవు సంచారం బయలు దేరనప్పుడు పురాణం చెప్పి, సభారంజనంచేసి పాఠశాలకు వార్షికాలు సంపాదించగలిగేవారు కొందరు రాగవరపగా పద్యం రచనటం, పద్యాలు గిరకటం మొదలైనశక్తులుండటంవల్ల పాటి విద్యార్థులలో, 'అల్లరి లో మల్ల పెద్ద' అన్నట్లుగా ఉండేవారని శాస్త్రిగారే చెప్పేవారు

వేం॥ శా॥ గారి ఆదేశం పదాలు పరుక్కనే తెరపి నివ్వక గట్టు తెంగుతూ వచ్చేస్తుంది వేం॥ శా॥ గారి ఆదేశంలో కొంత సంయమ ముంటుంది 'అంతేవాసి కృతాపరాధ సహనవ్యాపార పాశాయుణలో' అనే చిరకాపాదం వారికి ముందే సాక్షాత్కరించి, పిదప పద్యం అరంభ మయినదా అనిపిస్తుంది వేం॥ శా॥ గారిలో పరితనమూ, సాధుసంతనలూ ఉంటే, వేం॥ శా॥ గారిలో సహజ మురీ వేగమూ, ధారాళతవల్లగచ్చే అందం కనిపిస్తుంది ఇది దిగ్మాత్రంగా, వారి స్వభావాలకనుకూలంగా చూపించిన పద్యాలే కాని అంతటా ఇలా వేరువేరుగా వీరనాకి వీరు దొరకగు వారి కవిత్వంలో వేరు వేరు పేర్లలో ఉన్నపద్యాలు గనుక ఇచ్చి, వాటిలోనే పెరిగియున్న వారి స్వభావాలు కనిపిస్తున్నట్లుగా వ్యాఖ్యానించాను, అంతే.

* * *

పద్యం చదవటంలో వేం॥ శా॥ గారు పెట్టిన నూతనమార్గమూ, శ్రోతల నెమ్మళ్ళయినా ముగ్ధులను చేసి మోర్పోపెట్టే శాస్త్రిగారి పద్య ప్రపంచగారు గ్యా —

"ప్రతిఘటించిన ఎంతవారైన లక్ష్మీపతి మనకూలుడవగువాని కగాయుంగు"

మన్నట్లు ప్రతిపక్షభయంకరమూ, ఆశ్రితసులభమూ అయినవారి స్వభావమూ— వీటి యన్నిటినీగూర్చి వివరించుట కిట చోటులేనందు ముఖ్యంగా వారి పత్నీప్రియత్వమునుగూర్చీ, ఆ సత్యం కొఱకై వారికి సంఘటిల్లే కలహములనుగూర్చీ, ఇవట ప్రస్తావించలేకపోతి నని విచారిస్తున్నాను. ఎందువలనంటే—శాస్త్రిగారు కలహప్రియులనీ- కోపిష్ఠులనీ లోకం అనుకోవటం కద్దు ఇంతకంటే అపప్రథ మరియొకటి యుండదు. సత్యంకొఱకు, స్వీయ యశోరక్షణంకొఱకు వారు చేసిన పరిశ్రమకు లోక మేవాటికైనా గుర్తించకపోగు

"కవిజగత్కుటుంబీకుడు" అక్షరాలనిజమని శాస్త్రిగారు నిరూపించారు

శాస్త్రిగారి విద్యాకుటుంబం చాల పెద్దది ఆంధ్రసాహిత్యలోకంలో కృతప్రతిభులైన ప్రత్యక్షశిష్యులు లేరు ఉండగా ఏకలవ్య ప్రాయమైన శిష్యగణ మాంధ్రదేశ మంతటా ఆవరించి యున్నది. నేటి కవిపుంగవులందరికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వారి గురుతాముద్ర అంతో యింతో ఉండకే యుంటుంది 'నాదు పుస్తకపు బుర్రలు' అని మాత్రమే చిరకాలం చెప్పి కొని సంతోషపడుతూ వచ్చిన శాస్త్రిగారు సంతానవంతులై, మనమంతనూ మనమరాండ్రనూ ఎత్తికొన్నారు. కవుల ఋణం తమ మీద ఉంచుకోకుండా తమకు చేతనైన కవితాప్రతిఫలం ముట్టజెప్పుతూ, ఉన్నంతలో తుష్టి జెందుతూ, అయిదేండ్ల క్రిందటి వరకు—కడియంలో ఉన్నన్నాళ్ళూ, ఆ గృహదేవత తమ్ము విడిచి యేగే వరకు—అతిథి అభ్యాగతుల నాదరిస్తూ ధన్యజీవనం గడిపిన పూర్ణకాములు వారు.

అరవైయేళ్ళకు పూర్వమే పట్టిన కలం—ఏనుబదేండ్ల వయసునగూడా దించకుండా, ధారణాశక్తి, వాదకౌశలం, వక్రోక్తివైచిత్రి ఏమాత్రమ తగ్గని రచనలు చేస్తూ 'కవనార్థ ముద్రయించితి' అన్న పలుకు సార్థకం చేసుకుంటున్నారు. శిల్పమాత్రావశిష్టమై, మంచం మీదనుంచి దినుటకుగూడా ఓపికలేని స్థితిలో ఉన్న ఆ బడుగుజీవంలో ఇంకా సారస్వతజ్యోతి చెలుకుతూనే ఉండటం చూస్తే ఆశ్చర్యం కల్గుకుంది 'వడివడిగ ముత్యరీతి వ్రాయుచేర్పు' అని చిన్నవాడు చెప్పినమాట సత్యంగా, నేటికి ఆ మంచంమీద పండుకొనియే, ఒక్కక్షరం తప్పపోకుండా, సన్నగా, విడివిడిగా, తుదచదలలో కాగితాలు నింపుతూ రచన చేయని దినం నాకు దుర్దినమ్ మని పలుకుతూ యశోరక్షణం కొఱకు విక్రమిస్తూనే ఉన్నారా కవిభీష్ములు.

చైనాలోయుద్ధం రష్యాలో కమ్యూనిజం, హరిజనుల అలయప్రవేశం, రజాకార్ల దుండగాలూ, ఒక టేమిటి—లోకవృత్తమంతటినీ ఆకళింపుతూ ప్రతివిషయాన్ని గూర్చీ తమకు తోచినమాటలు వచనంలోనో, పద్యంలోనో నిబద్ధిస్తూ, లోకంలోతమకు గానిదేమీ లేదన్నట్లుగా, అన్నిటినీగూర్చి తమఅభిప్రాయం చెప్పవలసియున్న దన్నట్లుగా, నేటికీ వారు పరితాపపడడం చూస్తే కవి జగత్కుటుంబస డనేమాట నిక్కమని తోస్తుంది.

వెంకటశాస్త్రిగారి జీవితవిశేషాలు

(8-వ పేజీ తరువాయి

ఒకచోట వీరన్నమాట కేవలము స్వభావోక్తిమాత్రమే!

వీరు శతాధికంగా గ్రంథరచనచేశారు. ప్రబంధాలు, నాటకాలు, గద్యకావ్యాలు భాషాంతీకరణాలు మొదలయిన అన్ని వాఙ్మయశాఖలలోను వీరిలేఖిని నడిచింది వీరి పాండిత్యోద్యోగ విజయాలు ఆంధ్రదేశంలో అంతటా ఖ్యాతికెక్కాయి ఇప్పటి ఈ నాటకాలు కేవలం ప్రజలను ఆకర్షిస్తున్నాయి దేవీభాగవతము, బుచ్చిపిత్రిము, మొదలైనవి మహాకావ్యశ్రేణిలోని రచనలు. శ్రవణానందాది కావ్యాలు బహుళ ప్రచారం పొందిన కావ్యాలు

'తెలుగుకనన్న వ్యాకరణ దీపము చిన్నదా' అని మొదటనే గ్రహించిన వీరు, లక్షణాలు బట్టి వ్యాకరణాలురచించ వలెనుగాని, లక్షణాలచే కృత్రిమంగా భాషను బంధింప గూడదనే సిద్ధాంతానికి మార్గదర్శకులయినారు. గూర్జకవితలో జేరగాక తుమ్మెదపదాలు మొదలయిన పదకవితా మార్గాలలోగూడా శ్రీ వేంకటశాస్త్రిగారు సిద్ధహస్తులు పై వ్యాకరణ సిద్ధాంతంతో వీరు వ్యవహారిక భాషా ప్రవర్తకులు శ్రీ గిడుగు రామమూర్తి పంతులు గారికి మార్గదర్శకులయినారు. వేంకటశాస్త్రిగారు వ్యావహారిక భాషలో కూడా కాశీయాత్ర, పల్లెటూళ్లపట్టు దలలవంటి రచనలు బహుళంగా సంతరించారు. అనేక పత్రికలలో ప్రచురింపబడిన వీరి వ్యావహారిక భాషా రచనలు జీవులైన శిష్టవ్యావహారికానికి ఒరవడులైనాయి

వార్తకంలో శిష్టగ్రామ్యవ్యావహారికానికి చేయూతి ఇచ్చిన వీరికి ప్రజాసామాన్యం పైగల ఆత్మీయతకు శ్రీఅన్యసామాన్యమైనది వీరిది, రజాకార్ల దుండగాలు, గాంధీతత్త్వము, సామ్యవాదము, మొదలయిన అన్ని అధునాతన భావాలకూ రూపలాంపమన్ జోనిపివ' మహితిలాగ చలించిపోయి నిత్యసృష్టిలో నిమగ్నమయిన కవితాత్మ

ప్రమాణాలకు కవ్వరికీ లభించని ఒక ప్రత్యేక గౌరవం శ్రీ వేంకటశాస్త్రిగారికి లభించింది. నవ్యాంధ్ర వాఙ్మయంలో దిగ్దంతులలో కవిపండితులు, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, కాటూరి వేంకటేశ్వరరావు, పింగళి లక్ష్మీకాంతం, వేటూరి ప్రభాకరశాస్త్రి, వేలూరి శివరామశాస్త్రి మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రి ప్రభృతులు వారి శిష్యత్వ గౌరవం లభించినందుకే మురిసిపోతూంటారు. ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఆంధ్రకవులందరు వారి కవితావంశానికి చెందినవారే.

ఇలాంటి అనన్య సామాన్య గౌరవం శ్రీ వెంకటశాస్త్రిగారి కొక్కరికే దక్కింది.

వెంకటశాస్త్రిగారు ప్రాచీన కవితకు, నవ్యకవితకు బంగారు వారధి వంటివారు. వారిలో ప్రాచీన సంప్రదాయము, నవ జీవిత యుగీ వేగము సమానంగా కలసి ప్రవహిస్తూంటాయి కనుకనే వృద్ధులైనవారు నిత్య యౌవనులు జీవితంలో నిత్యనూతన చైతన్యతే వారి కవితాత్మలో అపంతర్వాహినిగా ప్రవహిస్తూంటుంది.

ఆంధ్రజాతి కవితామూర్తి అయిన శ్రీ వేంకటశాస్త్రిగారిని ఆస్థానకవిగా ఎన్నుకొన్న మద్రాసుప్రభుత్వం ఈ విషయంలో తెలుగుజాతి మన్ననకు పాత్రమయినది. ప్రజాప్రతినిధి అయిన మద్రాసు ప్రభుత్వం చేసే ఈ గౌరవంవల్ల అలనాడు శ్రీ కృష్ణదేవరాయలు చేసిన కవితోత్సవాలు జ్ఞాపకం వస్తున్నాయి ఇది నేటి ఆంధ్రజాతి చరిత్రలో ఒక పర్వదినమని భావిస్తున్నాము ప్రప్రథమంగా ఈ ఉత్సవంలో తెలుగుజాతి అంతా కవితకు పుష్పాంజలి పట్టింది.

"కవితార్థం బుదయించితిన్, సుకవితాకార్యంబు సాధ్యత్తి, నీ భవదీయ ద్వారన (దరింతు) దద్భవము నా భాగ్యంబు" అన్న ఈ కవి దివ్యవాణి అక్షరాలా సత్యము! నేటికీకవిని గౌరవించగలిగిన ఆంధ్రజాతి ధన్యము!

యస్. వి. రామమూర్తి ప్రసంగం

(1-వ పేజీ తరువాయి)

యదార్థ విషయం టంటే, కళలే దానికి ప్రాతిపదిక అని గ్రహించంబట్టి జాతి స్వాస్థ్యిక జగత్తును ఉపలక్షించబడాలనో, అది ఆ ప్రతిభమైన జాతి అనే దా అభిప్రాయం. అందుచేతనే ఆంధ్రరాష్ట్రంతో పాటు, రామపాదసాగర ప్రపత్తమైన నాయాకలగూడా నిజమౌతుందని అనుకుంటున్నాను అని ఆయన అన్నారు.

సర్ రామమూర్తి తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ ఆంధ్రులలో ఒడ్డులూరికి ప్రవహించే ఆ జీవ ప్రవాహమే, జాతిజాతి ప్రతిభకు శ్రీ రామరక్షకాగలదని అన్నారు. ఆంధ్రదేశంలో ప్రజాస్వామ్యం కొత్తరూపంలో అవతరించడంతో ఆంధ్ర శిల్పానికి గూడా కొత్త ఉద్దీపనం చేకూరగలదని ఆయన ఆశిస్సులు పలుకారు.

సర్ రామమూర్తిగారి ఉపన్యాసం లూర్తిపాఠం-

"వెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి సన్మాన సంఘంవారు ఈ సందర్భంలో ఆంధ్ర శిల్ప ప్రదర్శనాన్ని ఏర్పాటుచేయడంలో ఎంతో ఔచిత్యాన్ని పాటించారు అన్ని లలిత కళల్లోకి కవిత్వం అతిలలితమైంది ఇప్పుడు శ్రీ వెంకటశాస్త్రిగారిని ప్రథమాంధ్ర ఆస్థానకవిగా సన్మానించడం ఎంతైనా తగివుంది.

ఆంధ్రజాతి జీవితం అంతా కృష్ణా గోదావరీ నదుల నడిమి దేశంలో ఉయ్యాలలూగుతూ పెరుగుదలకు వచ్చింది. ఆదిలో రాజులు నన్నయ్య రూపంలో అవతరించిన తెలుగు కవిత్వవ్యక్తికి రాజమహేంద్రవరంలో ఉద్దీపనం చేకూర్చారు ఇవ్వాళ్ళ ప్రజలు, ప్రజాప్రభుత్వమూ కృష్ణానదీతీరంలో ఆ కవిత్వ వ్యక్తికి కొత్త రూపాన్ని దిద్దుతున్నారు.

లలితకళలకు ఆంధ్రదేశం అసలు పుట్టినిల్లు అని ఇక్కడ బాగా పాతుకుపోయినాయి రేఖాశిల్పంలో అజంతా అమరత్వంతో వెల్లాడుతున్నది. ఇది ఒక్క ఆ భారత శిల్పానికేగాక, అఖిల ఆసియా శిల్పానికిగూడా ఉరవడిగావుంది. క్రీస్తుకు పూర్వం రెండవ శతాబ్దంలో ప్రారంభమైన ఈ అజంతా రేఖా శిల్పం క్రీస్తు అనంతరం 7వ శతాబ్దివాటికి, సింహళము, తమళనాడు, మధ్యభారతం, మధ్య ఆసియా, ఉత్తరచైనా కొరియా, హోరుయూజీలదాకా ప్రాకిపోయింది హోరుయూజీ జపానులోవుంది. ఇక్కడ 7వ శతాబ్దంలో నిర్మితమైన ఒక దేవాలయం లో కుడ్యాలమీద చిత్రితములైయున్న లేఖాశిల్ప జగత్తును చూచి నేను అజంతా శిల్ప ఔత్కృష్ట్యాన్ని స్మరించుకున్నాను. ఇప్పుడు ఆ శిల్పం కొంతభాగం శిథిలమై పోయిందని విన్నాను. అయినా, చైనా సంవాబు అధ్వర్యంలోనూ, ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం హయాంలోనూ గూడా అజంతాశిల్పం జాగ్రత్తగా పరిరక్షింపబడుతున్నందుకు మనమంతా సంతోషిస్తున్నాము

ఆంధ్రులు ఒక్క లేఖాశిల్పంలోనే గాక, శిలా శిల్పంలోగూడా ప్రజ్ఞా నిధులని పేరు పొందారు. జాగార్జున కొండలు ఎల్లోరాపర్వతాలు, అమరావతీ స్థూపాలు ఇందుకు ప్రబల తార్కాణాలుగా నిలబడివున్నాయి ఆంధ్ర చాలుక్యులు ఇచ్చిన పోత్సాహానికి తమళచోళులు ఇచ్చిన ఉద్దీపనంతో ఈ ఆంధ్ర శిలాశిల్పం శోభిల్ల దేవాలయాలలో పుష్కలంగా పంచిలోహమూర్తులలోగూడా తన ప్రాచుర్యాన్ని గుడి గూర్చుకొన్నది ఇది 9, 11 శతాబ్దాలవాటి మాట అనంతరం ఈ సంప్రదాయం జావా, ఇండో-చైనాకు, పయాంకు ప్రయాణం చేసింది. ఈ మధ్యనేను ఇండో-చైనాలో అంగోరవాట్ దేవాలయంచూడటం తటస్థించింది. అక్కడ దాక్షిణాత్య దేవాలయ శిల్పచాతుర్యం పుష్కలంగా గుడిగూర్చుకొన్న ఛాయలు స్పష్టంగా కనుపించాయి.

ఆంధ్రసంగీతం త్యాగబ్రహ్మరూపంలో సీమాంతాలనుపోయింది. ఆంధ్రదేశంలోనేగాక, తమిళదేశంలోగూడా ఆయన సంగీతాన్ని హర్షించనివారులేరు. మొదటగా అది తంజావూరులో వెలసిన మహారాష్ట్రరాజ్యంలో ప్రాదుర్భవించింది అట్లాగే నాట్యకళగూడా తెలుగుదేశంలో అనాదిసిద్ధంగా విశిష్టసంప్రదాయాన్ని కాపాడుకుంటూరాచ్చింది. కవిత్వంమాత్రం సమాజంలోవున్న అన్ని అంతరువులను వూగిస్తూ పురాణాలరూపంలోను, ఇతిహాసాలరూపంలోను, ప్రబంధాల రూపంలోను, కావ్యరూపంలోను, జానపద గేయాల రూపంలోను రూపొందుచూ వచ్చింది. జానపదగేయాలలో జాబిలి కథ చెప్పుకోదగింది.

ఈ రోజున ఆంధ్రదేశంలో శిల్పపునరుజ్జీవనం అవసరమనిపిస్తున్నది. రేఖాశిల్పం బెంగాలు సంప్రదాయంలో అజంతాముఖంగా పోతున్నది. అయినా అది ఇంకా బాగా పాదులుకట్టి పెరగవలసిన అవసరంవుంది. సంగీతం, నాట్యం కొత్తదారుల్లో నడుస్తున్నాయి, కాని అన్నింటిల్లోకి తెల్లు కవిత్వం-చూత్రం,అతి నవ్యమైన చైతన్యాన్ని చేకూర్చుకున్నాడలు కలిపిస్తున్నాయి. కొత్త ఆదేశం అందులో తొంగిచూస్తున్నది. అసలు ఆంధ్రజాతి హృ

నోటీసు

మద్రాసు హైకోర్టు
ఓ పి నెం 195 ఆఫ్ 1949

1913 ఇండియన్ కంపెనీస్ చట్టం విషయములోను కదిరిలోని కదిరి శ్రీ లక్ష్మీ నరసింహా నిధి లిమిటెడ్ విషయములోను, పిటీషనరు కదిరి శ్రీ లక్ష్మీనరసింహా నిధి లిమిటెడ్ తరఫున కార్యదర్శి, కోట పుల్లయ్య శెట్టి

పై విషయములో కంపెనీ పిటీషన్ మీద 5-9-49-న తేదీన మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ వారు గావించిన ఉత్తరువు ద్వారా ఇండియన్ కంపెనీస్ ఆక్టు నిబంధనలక్రింద పైకంపెనీ, కోర్టు వారిచే వైండింగ్ అప్ చేయబడుటకు ఉత్తరువు చేయబడినది. కదిరిలోని ప్లీడరు, శ్రీ వి. రామచంద్రరావుగారు, అందుకు గాను అఫీషియల్ లిక్విడేటరుగా నియమింపబడియున్నారు.

మద్రాసు, 10-9-49 } ఏ. భుజంగరావు, డి. ఆర్. కృష్ణారావు, పిటీషనర్ తరఫు అడ్వొకేటు

నోటీసు

నేషనల్ ఇన్‌స్యూరెన్సు కం. లి

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా, ఉప్పలగుప్తం పోస్టు, నంగవరంలోని లాండు లార్డు, శ్రీ జిన్నూరి సత్యనారాయణమూర్తిగారి జీవితముపై జారీ చేసిన నెం 405174 రు పాలిసీపోయినందున, యీ తేది లగాయతు నెలరోజుల లోగా, పాలిసీ దాఖలుచేసి హక్కును నిరూపించుకొనుటకు ఎవరైనవారు మాకు ఆక్షేపణ తెలపని యెడల, సదరు పాలిసీ గురించి కంపెనీవారు అవసరమైన చర్య తీసుకొందురని యీందు మూలముగా తెలియపరచడమయినది

ఎస్. డి శ్రీనివాసన్,
మేనేజరు,
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా.

చిత్రకోట ఉబ్బసం మందు

దీనిని 6-10-49 తేదీ వర్తమానాడు సేవిస్తే ఒక మోతాదుతో ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. కాబట్టి యింగ్లీషులో వ్రాయవలెను
Shree Mahatma Maumbaba, Ayurvedic Ashram, Chitrakot, Dist Banda U P

వర్షాకాలపు సంకటములు

వాతావరణం చల్లపడటానికీ, పంటలకు నీటికొరకు, సంవత్సరంపాడుగునా మంచి నీరు లభించుటకుగాను, చెరువులు రిజర్వాయర్లు నిండేట్లు వర్షంకురవటానికీ, హిందూదేశంలో ప్రజలు వర్షాకాలంకోసం ఆతురతతో నిరీక్షిస్తుంటారు. కాని వర్షంతోపాటు జబ్బులుగూడ వ్యాపిస్తవి. దగ్గులు, జలుబులు, ఉబ్బసం, మలేరియాజ్వరం, నొప్పులు, కీళ్లవాతం, వెన్నుపోటు, తుంటినొప్పి, కలరా అతిసారము, రొమ్ముపడిశము, యింకా అనేక యితర బాధాకరమైన జబ్బులు అలముకొనును.

కెంప్ అండ్ కంపెనీ లిమిటెడ్,
వారు ఈ జబ్బుల నివారణకు విభిన్నమైన గృహచికిత్సలు తయారు చేసియున్నారు

కెంప్ సెక్లారల్ కాప్ రెమిడీ
4 డా॥ సీసా రు. 1-8-0
8 డా॥ సీసా రు 2-8-0

కెంప్ జ్వరం, ఏగ్ మిక్చర్
2 డా॥ సీసా రు. 0-14-0
4 డా॥ సీసా రు 1-4-0

కెంప్ చిరెటోన్సు బిళ్లలు
(జ్వరమునకు, టానిక్కు, జ్వరహరము)
100 బిళ్లల సీసా రు 1-12-0

కెంప్ కలరా టించరు
2 డా॥ సీసా రు. 1-8-0
4 డా॥ సీసా రు. 2-8-0

కెంప్ కీళ్లవాతం తైలము కీళ్లవాతము, తుంటినొప్పి, పోట్లు, బాధలకు
4 డా॥ సీసా రు. 2-0-0

ఇండియాలో మాచే తయారు చేయబడినవి

కెంప్ అండ్ కంపెనీ లిమిటెడ్
(స్థాపితము 1888)
"ఎర్పిఆహౌస్", కాదెర్‌రోడ్డు బొంబాయి 28
మీ డీలరువద్ద స్టాకులోవున్నవి లేదా కెంప్ నుండి వి పి పి ద్వారా తెప్పించుకోవండి

గొప్పరకం వాచీలు రు 10/12

స్విస్‌రకం. పైన పరిగాదూపుసు. గట్టి మెషినరీ. 5 ఏండ్లు గ్యారంటీ 4 జ్యూ॥ క్రోమియం కేసు. సుంద్రం లేదా నలుపదరము రు 10-12-0 పెండల్ పెకండుతో రు 13/- స్త్రీల సైజు 5 జ్యూ॥ రు 18/- రోల్డ్‌గోల్డు. రు 22/- రెక్టాంగులర్ బైర్ క్రోమియంకేసు 6 జ్యూ॥ రు 24/- మేలురకం రు 28/- స్పెషల్ 15 జ్యూ॥ వాల్డ్‌షేపు రు 31/- రోల్డ్‌గోల్డ 12 సం॥ గ్యారంటీ, 7 జ్యూ॥ రెక్టాంగులర్ రు 36/- మేలురకం రు 40/- 15 జ్యూ॥ రు 58/- మేలురకం రు 68/- జేబుగడియారం రు 11/- అలారం టైంపీసు రు 13/- మెచురకం రు 14/- పోస్టేజి అ 14 లు
JUBILEE WATCH CO, (A P 3)
Post Box No. 12213, Calcutta 5

కాళేశ్వరరావుగారి స్వాగతోపన్యాసం

(1-వ పేజి తరువాయి)

విజయయాత్రను సాగించినటులకాపనమును చేసినాడు పిమ్మట ఆంధ్ర దేశమంతయు గోల్కొండ నవాబుల క్రిందకు వచ్చినపుడు వారి మంత్రులగు అక్కన్న మాదన్న గారలు విజయవాడలో కట్టించిన పత్రుల శిథిలము నేటికిని కానవచ్చుచున్నవి. అత్యధిక క్రమశిక్షణతో దూర ప్రదేశములనుండి దయచేసిన తమరు మా స్వాగత మందుకొని మా చేత ఏతత్కార్యములలోని లోపములను మన్నించి తమ యెడల మాకుగల భక్తి గౌరవములను మాత్రము స్వీకరించి మమ్ములను కృతార్థులగా చేయ వేడుచున్నాను

భరత వర్షములోని దూరప్రాంతములకును విదేశములకును పోయి నివసించుచున్న ఆంధ్రులుగాక, ఒక్కభాషను మాట్లాడుచు ఒకే వాఙ్మయమును నాగరికతా వికాసమును కలిగిన మూడుకోట్ల ముప్పది లక్షలమంది ఆంధ్రులు, అనాదిగనుండి అనితభాగ్యమైన ఒకే ఖండముగా నున్న తమ మాతృభూమియైన విశాలాంధ్రములో నివసించుచున్నారు కృష్ణా, గోదావరి, పెన్న, తుంగభద్ర, ఋషికుల్యానదులు ప్రవహించుచున్న ఈ ఆంధ్ర భూమి ఆంధ్రుల స్వగృహము అరాజక పరిస్థితు లేర్పడిన, కొలది అంతరాయములలో తప్ప, యావత్తు ఆంధ్ర చరిత్రలోను ఒకే ఆంధ్రప్రభుత్వము క్రింద ఈ ఆంధ్రభూమి యంతయు పాలింపబడుచుండెను ఆంధ్ర సామ్రాజ్యకాలములోనేమి చాళుక్య సామ్రాజ్యములలోనేమి, కాకతీయ విజయనగర సామ్రాజ్యములకాలములలోనేమి, అక్బరుగోల్కొండ నవాబుల క్రిందకూడా, ఈ ఆంధ్రదేశమంతయు కలసి అవిచ్ఛిన్నముగా నుండెను. గోల్కొండ నవాబులు తాము ఆంధ్రరాజులమని చెప్పుకొని ఆంధ్రవాఙ్మయమును పోషించిరి. బహుదూరాంచాలలోని ఆంధ్రులు, బరిస్సాలోకి అక్రమముగా చేర్చబడిన ఆంధ్రులు తెలంగాణా, ఉత్తర సర్కార్లు, సెల్లారు, రాయలసీమ, చెన్నపట్టణం, మైసూరు స్టేట్‌లోని కోలారు మొదలగు ఆంధ్రప్రాంతములు, హోసూరు, కృష్ణగిరి, ఉత్తరార్కాటు, చెంగల్పట్టులలోని కొంత భాగములు వీటి అన్నింటిలో నివసించుచున్న ఆంధ్రులు ఎల్లప్పుడును చరిత్రలో ఒకే లక్షంగల అదిభాగ్యమైన ఆంధ్రజాతిగా కలకియుండిరి ఒకే ప్రభుత్వక్రింద పరిపాలింపబడిరి ఈస్టు ఇండియా కంపెనీవారు ఈ ప్రాంతములన్నిటిని ఒకేసారిగా జయించక క్రమక్రమముగా భాగములుగా ఆక్రమించుటవలన ఆంధ్రదేశము నంతను విచ్ఛిన్నముచేసి మద్రాసు, ఒరిస్సా, మధ్యరాష్ట్రీయులను మూడు రాష్ట్రముల క్రిందను, నైజాం, మైసూరులను రెండు స్వదేశ సంస్థానముల క్రిందను, తియిడు ప్రభుత్వము క్రింద పంచిపెట్టియున్నారు

ఈ యావదాంధ్ర దేశము మరల ఒకే ఆంధ్రరాష్ట్రముగా చేయబడి, ఒకేరాష్ట్ర పరిపాలనము క్రిందకు వచ్చి, ఒకే విధమైన ఆర్థిక, నైతిక, వైజ్ఞానిక వికాసమును పొందు దినమును చూడవలెనని ప్రతి ఆంధ్రబాటుని యొక్క యా, బాలికయొక్క యు కలయియున్నది స్వతంత్ర భారతి వర్షములో నిజమైన ప్రజారాజ్యము సాధితమగుటకు ప్రజల భాషలో సమస్త విజ్ఞానమునిచ్చుట, యావత్తు శాసనముల పరిపాలన జరుగుట, అత్యవసరమని అందరును ఒప్పుకొన్న విషయము ఇంగ్లీషు పదిహేను సంవత్సరములలో అదృశ్యము కావన్నది హిందీ జాతీయ భాషగాను ప్రజల మాతృభాషలు రాష్ట్రీయ భాషలుగాను, చేయబడుట నిశ్చయము ఒకే మాతృభాషనుకలిగి ఒకే అవిభాజ్య ఆంధ్ర దేశముగా నున్న మూడు కోట్ల ముప్పది లక్షల జనసంఖ్యగల విశాలాంధ్రభూమి ఒక ప్రత్యేక రాష్ట్రముగా కావలెనని ఆంధ్రులు కోరట సమంజసము, ధర్మము ఈ కోరిక సఫలీకృతమగుటకు కొంచెము కాలహరణమగునేమో కాని ప్రపంచములోని ఏ అధికారుడు ఆంధ్ర ప్రజలయొక్క యీ న్యాయమైన కోరికను ఎదిరించజాలరు ఆంధ్రులెల్లరు కలసి దృఢసంకల్పముతో పట్టుదలగా పనిచేసినచో ఈ కోరిక అచిరకాలంలోనే సిద్ధించగలదు ధర్మము జయించితీయవలసినదే ఈశ్వరాజ్ఞ. ఆంతవరకును ఆంధ్రులైక్యతను ఇట్టి వైజ్ఞానిక పథములవలన గట్టిపరచుకోవలసియున్నది

ఆంధ్రమహాకవివిశేషులకు శ్రీ కళాప్రపూర్ణ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి యఖండ ప్రతిభను గూర్చియు, యావజ్జీవ ఆంధ్రభాషా సేవనుగూర్చియు ఎందరో భాషాకోవిదులు ప్రశంసించబోవుచున్నారు వారి కళావధానములు మేము విద్యార్థులుగానున్న కాలములోనే మా కందరకును గౌరవార్హత్వములను కలుగచేసినవి. వారి కావ్యములు, నాటకములు ఇతర రచనలు యావదాంధ్రదేశములో వారికి పూజ్యస్థానమును కలిగించినవి అనేకమంది ప్రఖ్యాతికవులు వారి శిష్యులు ఇట్టి సుసామాజికులగు మద్రాసు ప్రభుత్వమువారు ఆస్థానకవిగా నిర్ణయించుట మిగుల ముదావహము

ఈ వైజ్ఞానికసభల, కళాప్రదర్శనముల సందర్భమున ఒకమాట చెప్పి నా వ్యాసమును ముగించుచున్నాను. ఏకాలములోనైనను ఒకజాతియొక్క నాగరికతకు కొలతబద్ధ ఆకాలమున వారికిగల వాఙ్మయమే నవీన నాగరిక జాతులకో సరితూగవలెనన్న ఆంధ్రవాఙ్మయము అన్ని శాఖలలోను ఎంతయో అభివృద్ధి కావలసియున్నదనుటలో సందేహమే లేదు ఘనతరమైన రెండువందల సంవత్సరములగా మనదేశము ఆంగ్లేయ సామ్రాజ్యము క్రింద రాజకీయ ఆర్థిక వైజ్ఞానిక దాస్యములో క్రుంగియున్నది విజేతప్రభుత్వము మన సంస్కృతిని దేశభాషలను అణచివైచి విదేశభాషయగు ఆంగ్ల భాషను, ఆంగ్లవిజ్ఞానమును వ్యాపింపచేసినది. విద్యావంతులు ప్రజలుకూడ ఆంగ్లభాషా వ్యామోహితులైనారు. సంస్కృతపండితులుకూడ ఆంధ్రవిద్వాంసులు, కవులు, కళాకారులు ఎట్టి ప్రోత్సాహములేదు. అట్టి వైజ్ఞానిక అంధకారములలో కూడ సంస్కృతాంధ్ర భాషలకు సేవచేసిన భాషాకోవిదులెల్లరకు మనము అత్యంతముగా కృతజ్ఞత తెలుపవలసియున్నది ఇప్పుడు మనము ముప్పది మూడుకోట్ల జనసంఖ్యగల స్వతంత్రభారతములో నున్నాము మన జాతీయపితా బాపూజీ మనకు స్వతంత్రమును సంపాదించి తన అవతారమును చాలించినాడు విదేశదాస్యము పూర్తిగా తొలగిపోయినది. ఆంగ్లేయభాష అదృశ్యమై పోవుచున్నది అఖండ ప్రజారాజ్యము వచ్చుచున్నది ప్రజల మాతృభాషలలోనే సమస్తవ్యవహారములు నిర్వర్తింపబడును. ఆంధ్రదేశప్రజలకు ఆంధ్రభాషాకోవిదులే నాయకత్వమువహించి ప్రజలకు మరచి విజ్ఞానమును ఆంధ్రభాషలో నిచ్చి వారిని సక్రమ మార్గము నడిపింపవలసియున్నది. సంస్కృతమునుకూడ బాలబాలికలు బాగుగా నేర్చుకొనుట అవసరము ఆ భాషలోనే మన జాతీయవిజ్ఞానము కలదు

మన జాతీయవతారకుమీద ఆశోకుని ధర్మచక్రము కేయబడినది గాంధిమహాత్ముడు స్వాతంత్ర్య విప్లవకారుడేగాక ధర్మసంస్థాపన కొరకవతరించిన మహాఋషి సత్యమునైతే యున్నాడు ఆయన జీవితము ఉపనిషత్తులలోని ధర్మములను ప్రస్ఫుటము చేయుచున్నది

తత్రేయో రూపమత్స్య స్వజక ధర్మం। తస్మాత్ ధర్మాత్పరం నాస్తి। అథో అబలీయాన్ బలీయాంసమశంసతేధర్మేణ। బృహదాయోవై సధర్మః, సత్యం వైతత్। అని బృహదారణ్యోపనిషత్ పదివేల సంవత్సరములక్రింద—సందేశ మిచ్చినది! అనగ పరమేశ్వరుడు ధర్మము అనుఉత్కృష్టరూపమును దాల్చెను. కర్మము కన్న ఎక్కువది లేదు. ధర్మపక్షమున నున్నవాడు ఎంత బలహీనుడైనను, తనను ఎదుర్కొన్న అధర్మపరుడను బలవంతుని యోడించగలదు ధర్మమే సత్యము

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతంగమయ. జైహింద్.

సంవత్సరాంతమున హైద్రాబాదు రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు

ఏర్పాట్లు దాదాపు పూర్తి అయినట్లే

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు సెప్టెంబరు 16 హైదరాబాదు చరిత్రలోనే, బహుశః భారతదేశ చరిత్రలోనూడ మొదటిసారి సంస్థాన రాజ్యాంగ పరిషత్తుకు వయోజన వోటింగు హక్కు ననుసరించి ఈ సంవత్సరాంతములోపుగా జరుగనున్న సంస్థానమునందలి 1 కోటి 80 లక్షలమంది ప్రజలలో 90 లక్షల మందికి వోటింగు అధికారముండును ఎన్నికల కమిషనరు శ్రీ శివశంకర్ గారు ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపములను 7 నెలలనుండి సాగించుచున్నారు. 82 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణముగల సంస్థానములో వందలకొలది పోలింగు స్టేషనులను యేర్పరుచు పనిని ఆయన దాదాపు పూర్తిచేసియున్నాడు హైదరాబాదులోను భారతదేశమునందలి యితర ప్రదేశములలోను ముద్రణాలయములలో పని చేయించి అయిన 90 వేల పుటల వోటర్ల పట్టికలను సిద్ధముచేసియున్నాడు శ్రీ శివశంకరగారు చాలా అసుధర్మాడు జనఘడ్‌లో ఈ వాక్యము గైకొనుటకు అయినే యేర్పాటులు చేసెను హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల యేర్పాట్లుకూడ ఆయనే చేసెను

పోలీసు చర్య అనంతరము ఈ సంస్థానములో జరిగిన అనేక చరిత్రాత్మకమగు సంఘటనలలో రాజ్యాంగ పరిషత్ ఎన్నికలు ప్రధానస్థానము నాక్రమించుచున్నవి సంస్థానమునందలి కోటి 60 లక్షల ప్రజలు 188 పట్టణములలోను 22 438 గ్రామములలోను నివసించుచున్నారు. రాజ్యాంగ పరిషత్తు స్థాపించవలెనన్న ఎన్నికల పట్టికలు తయారుచేయవలెను నియోజకవర్గములు నేర్పరుపవలెను. పోలింగు స్టేషను లేర్పరచి, ఎన్నికలను నిర్వహించవలెను నియోజకవర్గముల నిర్ణయము శీఘ్రముగా పూర్తియైనది సంస్థానము 135 నియోజకవర్గములుగా విభజింపబడును దాదాపు అన్ని నియోజకవర్గములు ఏకసభ్య నియోజకవర్గములే. వోటర్ల పట్టికలు రాబోవు మాసము పూర్తియగునని అనుకొనుచున్నారు వోటర్ల పట్టికలను ముద్రించు పని హైదరాబాదులో మాత్రమే గాక వార్ధా, నాగపూరు, అకోలా, చాందా, షోలాపూరు, సతారా, పూనాలలో జరిగినది

హైదరాబాదులో తెలుగు మాట్లాడువారు 75,29,229 మహారాష్ట్రీయులు మాట్లాడువారు 39,47,089 కన్నడము మాట్లాడువారు 17,24,180 ఉర్దూ మాట్లాడువారు 21,87,045 తెలుగు వోటర్ల పట్టికలు తెనాలి విజయవాడ మద్రాసు రాజమహేంద్రవరములలోను, కన్నడ వోటర్ల పట్టికలు హుబ్లీ, గడగ్ ధార్వార్, బెంగుళూరులలోను ముద్రింపబడినవి. ఈ పట్టికల నిజత పరిశీలనముగూడ పూర్తియైనది ఈ రూపాంతరములలోపుగా పట్టికల ముసాయిదాలు ప్రచురణమునకు సిద్ధముగా నుండును ప్రచురణానంతరము క్లెయిములు, ఆక్షేపణలు దాఖలు చేయుటకు ఒకనెలవరకు గడువు విచ్చెదరు పరిశీలనలు గావించి అధికారులు వానిని పావధానముగా వినెదరు.

హైదరాబాదు సంస్థానము భారతయూనియనులో కలిసిపోవలెనా? లేక తమతమ భాషల విజ్ఞానముల వికాసమునకై తెలుగు ప్రాంతము ఆంధ్ర రాష్ట్రములోను, మహారాష్ట్ర కన్నడ ప్రాంతములు మహారాష్ట్ర కన్నడ రాష్ట్రములలోను లీనమై పోవలెనా? అను విషయమును నిర్ణయించుటకుగాను రాజ్యాంగ పరిషత్తును తప్పక సమావేశపరిచెదరని ఆయన చెప్పెను వోటింగ్ హక్కు పొందిన ప్రధాన హక్కగుట చేతను, ఈ హక్కును చక్కగా వినియోగపరుచుటకు ప్రధానవిధి యగుటచేతను ఈ హక్కును హైదరాబాదు ప్రజలు తప్పక చలాయించితురని ఆయన నిర్వసించెను.

నటనటకులు, గ్రంథకర్తలు, పత్రికారచయితలు ఆంధ్రజాతియొక్కయు భారతజాతియొక్కయు స్వతోముఖమైన అభివృద్ధిని గాంచి ధర్మప్రబోధముచే ప్రజలను ఉద్రేకపరచి ప్రపంచశాంతులో మరల భరతిక్షేత్రము గుమస్థాన మలంకరించు నటుల కృషి సలుపుదురుగాకయని కోరుచున్నాను. శ్రీ కళాప్రపూర్ణ వెంకటశాస్త్రిగారి సన్మానమహోత్సవమునకు తేముషీ సురంధరులు ప్రతిభావంతులు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టరు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి గారు అధ్యక్షతి వహించవలెనని కోరుచున్నాను

అసతోమా సద్గమయ తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతంగమయ. జైహింద్.

హైద్రాబాదులో పైగా ఎస్టేట్లు రద్దు

హైద్రాబాద్, సెప్టెంబరు 16

హైద్రాబాద్ సంస్థానంలో 20 లక్షల యకరాల విస్తీర్ణం కలిగిన మూడు పైగా ఎస్టేట్లు నిన్న హైద్రాబాద్ ప్రభుత్వ స్వాధీనమైనవి. ఈ పైగాలలో నున్న మొత్తం జనాభా 8 లక్షలు పైగా ఎస్టేట్ల ప్రధాన కార్యాలయమునందు హైద్రాబాద్ జాగీరుపరిపాలనాధికారి ఎల్. ఎస్ సప్త పైగాల పరిపాలనను స్వాధీనం చేసుకొనెను ఈ సందర్భంలో సప్తగారు ప్రసంగిస్తూ, యీమార్పువల్ల లాభం పొందువారు జాగీర్లలోని ప్రజలేగాక సంస్థాన ప్రజలందరూ కూడా నని అన్నారు.

మద్రాసుపై ఆంధ్రులకే మాత్రమూ హక్కు లేదట

భారత ప్రధాని నెహ్రూకు తమిళుల మహజరు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 మద్రాసు నగరంపై ఆంధ్రులకు ఎట్టి హక్కులూ లేవని రాజ్యాంగ పరిషత్తులోని 11 గురు తమిళ ప్రాంత ప్రతినిధులు నేడు పండిట్ నెహ్రూను కలిసికొని చెప్పారు

వారు సమర్పించిన మహజరులో ఇట్లా వున్నది

"ఆంధ్రరాష్ట్రంలో మద్రాసును చేర్చమనీ, లేకపోతే నగర ఉత్తర ప్రాంతమైనా ఆంధ్రులకివ్వవలెననీ, అక్కడ కాకపోతే దానిని చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా విడతీయవలెననీ కొందరు ఆంధ్ర నాయకులు ఈ మధ్య చేస్తున్న ప్రచారం తమిళవారు ప్రజలకు చాలా ఆందోళన కలిగిస్తున్నది.

ఆంధ్రరాష్ట్రాన్ని ప్రత్యేకించటానికి మాకేమీ అభ్యంతరం లేదు మీగడ, సర్దార్ పటేల్ కాంగ్రెసు అధ్యక్షులు ఈ విషయంలో చేసిన తీర్పును కూడా మేము హర్షిస్తున్నాము

తమిళ నాడులోనివిపిందే ఇతర భాషా ప్రజల పట్ల తమిళులు ఎప్పుడూ సహనభావాన్నే ప్రదర్శించారు కన్యాకుమారి అగ్రం వరకూ మా ప్రాంతంలో దాదాపు 25 లక్షల ఆంధ్రులు నివసిస్తున్నారు. అనేకులు మలయాళీలు కూడా మాలోనివసిస్తున్నారు. వీరుకాక మరాఠీ గుజరాతీ హిందీభాషా ప్రజలు, ఇటీవల సింధీరక్షణార్థులు మా ప్రాంతంలో స్థిరనివాసము లేర్పరుచుకున్నారు. వీరందరికీ తమిళనాడు స్వాగత మిచ్చింది ఇటీవల ఆంధ్ర నాయకులు చేసే ప్రచారం తమిళవారిలో శాంతికి తీవ్రంగా భంగకరమయ్యేటట్లున్నది

మద్రాసునగరంలో నిజానికి తమిళ జనాభా చాల ఎక్కువ ఆంధ్రులు ఒక భాగముమాత్రమే వున్నారు కనుక ఈ సమస్యను భారతప్రభుత్వం శాంతంగా పరిష్కరించి వేయాలి

మద్రాసుకు కనిష్ఠసామీప్యంలోవున్న ఆంధ్రగ్రామం నగరానికి 18 మైళ్లు ఉత్తరంగా వున్నది అన్నివైపులా పరాయి జనాభామాత్రమే వున్న మద్రాసు నగరాన్నిగాని, లేక నగర భాగాన్నిగాని ఆంధ్రరాష్ట్రానికి వీలవంగా రాజధానిగా చెయ్యగలరనుకోవటం అర్థం కాకుండా వున్నది.

ఆంధ్ర నాయకులలో కొందరు చేసే ప్రచారంవల్ల ఆంధ్రులకు ఒరిగే లాభమేమీలేదు పైగా తమిళనాడులో శాంతిభంగం కావచ్చును కనుక ఈవిషయాన్ని భారతప్రభుత్వం తక్షణం పరిష్కరించవలసివున్నది"

ఈ మహజరుమీద సంతకం చేసిన సభ్యులు: శ్రీ టి టి కృష్ణమాచారి, డా॥ పి యిన్ సుబ్బరాయన్, సి సుబ్రహ్మణ్యం, వి. వి మునిస్వామిపిళ్ళ, అలగేశన్, డా॥ వి. సుబ్రహ్మణ్యం, వేలాయుధపాణి, పి. కక్కన్, ఎల్ కృష్ణస్వామిభారతి, రామనాథగోయెంకా, పి. రామయ్య

ప్రివీకౌన్సిల్‌కు అపీళ్లు

(1-వ పేజి తరువాయి)

ప్రారంభంకాదు ఇందులో గాజ్జే ప్రభృతులు తరఫున జాన్ మేగా అనే ఆయన్న డబ్ల్యూ డబ్ల్యూ. బాక్సు కంపెనీవారు పంపిస్తున్నారు ఈ కంపెనీవారికి గాజ్జే ప్రభృతులు తమ న్యాయవాదులుగా పెట్టుకున్నారు.

భారతప్రభుత్వం తరఫున అచ్యుత ఎవరు వాదిస్తారో ఇంకా తెలియకపోయినా, ఇంగ్లీషువాడుమాత్రంకాదని, ఒక బారిస్టర్‌నే ప్రాతిపదికనవారు పంపుతారని అంతా అనుకుంటున్నారు ఆయనకు అన్ని ఆధారాలు లండన్‌లోని మన హైకమిషనర్ ఇవ్వగలరు

కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలు

కాంగ్రెస్ అఖండ విజయం

విజయవాడ, సెప్టెంబరు 16 కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలలో యింతవరకు తెలిసిన ఫలితాలనుబట్టి పశ్చిమకృష్ణాలో కాంగ్రెస్ 17 స్థానములలో 26 లభించినవి మిగతా ఒక స్థానమునకు స్వతంత్రాభ్యర్థి కోమటి చుక్కయ్య 100 మెజారిటితో గెల్చెను

తూర్పు కృష్ణాలో

తూర్పుకృష్ణాలో 25 స్థానములకు 20 కాంగ్రెసు లభించినవి 5 గురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు.

నెల్లూరు జిల్లా

నెల్లూరు, సెప్టెంబరు 16 — ఈ జిల్లా బోర్డు 52 స్థానాలలో ఇంతవరకూ 37 కాంగ్రెసుకు లభించినవి స్వతంత్ర అభ్యర్థులకు 7, సోషలిస్టులకు 2 స్థానములు లభించినవి కొడవలూరు ఫిర్కాలో కమ్యూనిస్టు అభ్యర్థి జొన్నా కొండయ్య కాంగ్రెసు అభ్యర్థి రామిరెడ్డిని ఓడించి మిగతా స్థానముల ఫలితములు ఇంకనూ తెలియవలసి యున్నది

ఆలంద్ హత్యకేసు

సికింద్రాబాదు, సెప్టెంబరు 15 ఆలంద్ హత్యకేసు నేడు పింటో విచారణ సంఘమువారి ఫైనునుండి గుల్బర్గాజిల్లా 'బి' విచారణసంఘమునకు మార్చబడినది ఈ కేసు ముద్దాయిలపట్టికనుండి కాసిమ్ రజ్వీపేరు ప్రభుత్వమువారి ఉత్తరువుల ననుసరించి ఉపసంహరించుకొనబడెనని పాఠకులకు తెలిసియే యున్నది గత సంవత్సరము సెప్టెంబరులో 9 మందిని హత్య చేసినందుకు ఈ కేసులో 67 గురిపై నేరము లారోపింపబడినవి.

బీబీనగర్

సికింద్రాబాదు, సెప్టెంబరు 15 బీబీనగర్ కేసు పింటోగారి ప్రత్యేక విచారణ సంఘము యెదుట ఈ 26 తేదీన విచారణకు వచ్చుచు నేడు విచారణ సంఘమువారు సమీపకాలమైనప్పుడు బీబీనగర్ కేసులో ఉపయోగింపబడు భాష ఆంగ్లముగా నుండవని, మేజిస్ట్రేటు యెదుట విచారింపబడు వారంటోకేసువంటిదిగా నుండునని కోర్టువారు నిర్ణయించిరి జిల్లాభాషలలో యిప్పు సాక్ష్యము ఆంగ్లములోనికి తర్జుమా చేసి దానిని పార్టుహాండులో తీసికొని, దానిని వాక్యములుగా మార్చి సాక్షులకు చదివి వినిపించి, దానిపై వారి సంతకములు పుచ్చుకొందురని కోర్టువారు చెప్పిరి

ఈ కేసులో బందిపోట్లు, గృహదహనములు, దోపిడిచేకిరను నేరములు కాసిమ్ రజ్వీతో సహా 7 గురిపై మోపబడియున్నవి కాసిమ్‌రజ్వీ పక్షము ముగ్గురు న్యాయవాదులు వాదించెనను ఇంకా యిద్దరు ముద్దాయిలు న్యాయవాదులను పెట్టుకొనియున్నారు. ఇద్దరు తమ పక్షమున వాదించుటకు యింకను యేర్పాట్లు చేసికొనలేదు సయ్యద్ కాసిమ్‌రజ్వీ కుమారుడు, ఇంకా కొంతమంది నేరస్థులని చెప్పబడువారు తప్పించుకొని తిరుగుచున్నారు

కాశ్మీర్ కమిషన్ విఫలప్రయత్నం

1 వ పేజి తరువాయి

అన్నదికాదు, ఇది సాధ్యమైనంతత్వరగా జరగాలి వోటే, మన్యత్తి తీర్పుకు ఏ విషయములకు అప్పగించాలి అన్న విషయంమీద ఇండియా పాకిస్థాన్లు సమిష్టిగా ఒక నిర్ణయానికి రావాలి అని కమిషన్ చేసిన ప్రతిపాదన ఏమాత్రమూ ప్రయోజనకారి కాజాలదు, ఢిల్లీలో గడచినసారి జరపదలచిన సమావేశానికి పట్టిన గతే ఈ సమావేశానికి పడుతుందనటంలో సందేహంలేదు కమిషన్ మొదట్నుంచీ ఇండియాకు ఒకవిధంగా చెబుతూ పాకిస్థాన్‌కు ఇంకోవిధంగా చెబుతూ వచ్చింది, ఈ సందిగ్ధ ధోరణి కూలాన్నే వ్యవహారం ఈ స్థితికి వచ్చింది ఇండియాను ప్రాతిపదికనూ తీసుకొని నిర్ణయాలకు నిర్ణయాలు కలిగి యుండుట వలన ఈ టానిక్ శరీరము యొక్క వ్యాధి విరోధక శక్తిని అభివృద్ధిపరచటమే కాకుండ, మీ విద్యార్థి మంచి అవయవ పుష్టియును

గట్టి ఏలు వరువేయును కలిగి పెరిగేటట్లు వమ్మకముగా వరిచేస్తుంది.

A SPW Product



సోల్ డిస్ట్రిబ్యూటర్లు.
స్టాండర్డు ప్రాడక్ట్సు లిమిటెడ్.,
9, శంబువాన వీధి, మద్రాసు.

SM-

హాలీబారంజ్

హాలీబట్ లివర్ ఆయిల్‌ను పుచ్చుకోవలసిన ఉత్తమ మార్గము

హాలీబారంజ్‌లో గల ఆరోగ్యమును కలుగజేసే గుణములను బట్టి, అది విద్యార్థులకును, పెద్దవారికి వీ గూడా మిక్కిలి మేలైన టానిక్ అది పరిశుద్ధమైన హాలీబట్ లివర్ ఆయిల్ నుండిన్ని నారింజపండ్ల నుండిన్ని లభించిన విటమిను పదార్థము పుష్కలముగా కలిగియుండుటవలన ఈ టానిక్ శరీరము యొక్క వ్యాధి విరోధక శక్తిని అభివృద్ధిపరచటమే కాకుండ, మీ విద్యార్థి మంచి అవయవ పుష్టియును



ఆలెన్ & హాన్‌బరీస్
లిమిటెడ్ వారి చే ఇంగ్లాండులో తయారుచేయబడుచున్నది
క్లయివు బిల్డింగ్స్, కలకత్తా.
మరియు
ధర్మనూర్ బిల్డింగ్స్,
పరీఖోజీషా మెహతా రోడ్, బాంబే.

వసంతకుసుమాకరం

మధుమేహము, రాచపుండ్లు, జీర్ణస్త్రీ వ్యాధులకు అమృతము.

విదేశములయందు మా బొమ్మాయి వాడబడి ప్రఖ్యాతి గాంచినది 1 తు॥ రు 25/-

పూర్ణచంద్రోదయము

తుయ, పుష్కలనష్టము, మేహ ఉపద్రవములకు బంగారమే కలిగియున్నది 1 తు॥ రు 20/-

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
5 లూరు

కుష్ఠం * బొల్లి

వక్షిరా మేహమచ్చలు, పెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. బి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, కూ॥ గో॥ జిల్లా,

FOR YOUR RURAL HOME
AN EXCELLENT COMPANION

IRP
406-B MODEL
Six valve all wave dry battery golden voiced radio of attractive appearence wonderfully fine

అమెరికా ఆధ్వర్యాన పసిఫిక్ ఒడంబడిక

కామన్వెల్తు చర్చలలో ఆస్ట్రేలియా న్యూజీలెండుల సమ్మతి; ఇండియాపాకిస్థాన్లప్రాతికూల్యం

బిగ్విన్‌ఇన్ (కెనడా), సెప్టెంబరు 14: అమెరికా ప్రధాన భాగస్వామిగా ఉండే పద్ధతిలో పసిఫిక్ సమాఖ్య ఏర్పడితే దానికి తాము సమ్మతిస్తామని ఇక్కడ అనధికార రీత్యా జరుగుతున్న కామన్వెల్తు ప్రతినిధుల సమావేశంలో ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌ల ప్రతినిధులు వెల్లడించారని సమావేశానికి చెందిన ఒక ఉద్యోగి నేడు ప్రకటించాడు. గత యుద్ధానంతరం ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లు చేసుకున్న రక్షణ ఒడంబడికకు (కాన్‌బెరా ఒడంబడికకు) పసిఫిక్ ఒడంబడిక పొడిగింపుగా ఉండాలన్న ఆశను వారు వెల్లడించారు.

ఈ సమావేశం రహస్యంగా జరిగింది. ప్రతినిధులపేర్లు వెల్లడించటం జరగలేదు.

తమ విభేదాలు పరిష్కారమయ్యేటంతవరకూ, ఇండోనీసియా సమస్య ఆ ప్రజలకు సంతృప్తికరంగా పరిష్కారమయ్యేటంతవరకూ ఏ పసిఫిక్ ఒడంబడికలోనూ చేరకూడదని ఇండియా, పాకిస్థాన్‌ల ప్రతినిధులు నిర్ణయించుకున్నారు పాకిస్థాన్‌లో గుండా ఇండియామీద దెబ్బ కొట్టాలని రష్యా ప్రయత్నిస్తే అది పాకిస్థాన్ ప్రజల శరీరాలమీద నుండే చేయవలసి ఉంటుందని పాకిస్థాన్ ప్రతినిధివర్గములో ఒకసభ్యుడు ప్రకటించాడు.

సింహళ ప్రతినిధి మాటలాడుతూ తమ ప్రజలు జాతీయాభిమానం కలవారే అయినప్పటికీ, తమదేశంలో బ్రిటిషు యుద్ధస్థావరాలుండటం తమ రక్షణకే మంచిదని భావిస్తున్నారని చెల్లడించాడు.

ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌ల ప్రతినిధులు ఇప్పట్లో పసిఫిక్ రంగంలో ప్రమాదహేతువేదీ లేదని భావిస్తున్నప్పటికీ, బ్రిటిషు నౌకాబలం తమను రక్షించలేదనీ, తమరక్షణకు ఇతర పన్నాళాలు చేసుకోవాలనీ గ్రహించారు. తమకున్న పారిశ్రామిక సంపదలు ఎంతో తక్కువ కాబట్టి పసిఫిక్ ఒడంబడికలో అమెరికా పెద్ద భాగస్వామిగా ఉండాలని ఆ దేశాలు కోరుతున్నారు.

దూరప్రాచ్యంలో ఆర్థిక, రాజకీయాభివృద్ధి ముందు సైనికావసరాలు పరిగణించబడాలన్న అభిప్రాయాన్ని పశ్చిమరాజ్యాలు వదులుకోవాలని ఒక భారతీయ ప్రతినిధి అన్నాడు.

ఇండియా - పాకిస్తాన్‌ల పాత్ర

ఒక బ్రిటిష్ ప్రతినిధి మాట్లాడుతూ హిందూమహాసముద్రపు వ్యూహప్రాధాన్యమును అశ్రద్ధ చేయకూడదనీ, తూర్పుదేశాలు ఏదో ఒక రక్షణ ఏర్పాటు చేసుకోవాలనీ అన్నాడు తమ ఆంతరంగిక సమస్యలవల్ల ఆదిపాధ్యం కావటం లేదని ఆదేశాల ప్రతినిధులు చెప్పగా ఆ ప్రతినిధి "అమెరికా, కెనడాల మధ్యఉన్నట్లుగా ఇండియా పాకిస్థాన్‌లు కూడా సైనిక రక్షణలేని సరిహద్దులను ఏర్పరచుకుని ఉభయ సైన్యాలూ కలిసి ముఖ్యసరిహద్దులను కాపాడాలి" అని సూచించాడు.

బర్మాలో ఎటువంటి అవాంతరం వచ్చినా పరిష్కరించటానికి - అవసరమైతే సాయుధ చర్యలకు కూడా సిద్ధపడి- ఇండియా, పాకిస్థాన్‌లు ఫూచీ వహించగలవా అని మరొక బ్రిటిష్ ప్రతినిధి ప్రశ్నించాడు. ఏ పరిస్థితులలోనూ తాము టువంటి ఫూచీని వహించ లేమని ఇండియా, పాకిస్థాన్‌ల ప్రతినిధులు స్పష్టపరిచారు. మిగిలిన ఆసియాదేశాలతో తమకున్న సంబంధాలను పట్టి తమలో ఎవరో సామ్రాజ్య వాదిగా పరిగణించబడటానికి సమ్మతించమని వారు అన్నారు.

అమెరికా హిందూమహాసముద్ర రక్షణకు ప్రత్యక్ష బాధ్యతను తీసుకుంటే అంగీకరిస్తారా అని బ్రిటిష్ ప్రతినిధి ప్రశ్నించగా, 'అవాంతర సమయాల్లో అమెరికా సహాయానికి మేము కృతజ్ఞులమే కాని ఇతర సమయాల్లో అమెరికా అంతరాత్మత్వం చూపనక్కరలేగు, అని భారత ప్రతినిధి జవాబిచ్చాడు. అని ఉద్యోగి వివరించాడు.

జెరూసలేమ్‌లో రెండు ప్రభుత్వాలు

ఐక్యరాజ్య సమితిలో ప్రత్యేకసంఘం ఏర్పాటు

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 13 ఐక్యరాజ్య సమితి ఏర్పాటుచేసిన పాలస్తీనా ప్రత్యేక సంఘం ఈ వేళ జెరూసలేము పరిపాలనకు ఒక ప్రణాళిక ప్రకటించింది ఈ ప్రణాళిక ప్రకారము జెరూసలేమును రెండు భాగాలుగా విభజిస్తారు. ఈ రెండుభాగాలనుంచీ సైన్యాలను తొలగించివేస్తారు

జెరూసలెము రక్షణ విషయం పరిశీలిస్తూ ఉంటాడు ఈ కమిషనరుకు నగర రక్షణకు, తన సిబ్బంది రక్షణకు అవసరమైన సైన్యాలు సేకరించే అధికారము ఉన్నది

ఈ కమిషనరుకు, అరబ్బులకు, యూదులకు ఏమైనా తగాదాలవస్తే వాటిని ప్రత్యేకమైన అంతర్జాతీయ న్యాయస్థానం విచారిస్తుంది. ఈ న్యాయస్థానంలోని న్యాయమూర్తులను ఐక్యరాజ్య సమితి ఎన్నుకుంటుంది పై ప్రణాళికలు ఒక సరిహద్దు సంఘాన్ని నియమించాలనికూడా ఉన్నది ఈ సరిహద్దు సంఘం యూదుల ప్రదేశానికీ, అరబ్బుల ప్రదేశానికి ఒక సరిహద్దు నిర్ణయిస్తుంది

యూదులకు, అరబ్బులకు, ఏర్పరిచిన ప్రత్యేకభాగాలలో వారికి సర్వాధికారాలు ఉంటాయని తెలుస్తున్నది అయితే ఈ ప్రత్యేక భాగాలలోని ప్రభుత్వాలు, ఎన్నికలద్వారా ఏర్పడాలో లేక యూదు అరబ్బు ప్రభుత్వాలు నియమించడంవల్ల ఏర్పడాలో స్పష్టంగా నిర్వచింపబడలేదని తెలుస్తున్నది.

ప్రభుత్వోద్యోగశాఖల పునర్నిర్మాణం

జైన్ అధ్యక్షుడుగా సంఘం నియామకం

హైదరాబాద్, సెప్టెంబరు 13.— హైదరాబాదు ప్రభుత్వ వివిధ శాఖల స్థాయీ స్థిరీకరణ చేయు విషయంలోను, ప్రభుత్వోద్యోగాలకు రిక్రూటు చేయుటకు అవసరమగు నియమ నిబంధనావళిని తయారు చేయుటలోను ప్రభుత్వానికి సలహాలు యివ్వటానికిగాను హైదరాబాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్. సి. జైన్ అధ్యక్షులుగా ప్రభుత్వోద్యోగ శాఖల పునర్నిర్మాణ సంఘము నొకదానిని ప్రభుత్వం నియమించింది.

ఈ సంఘంలోని యితర సభ్యులు, హైదరాబాదు జిల్లా సివిల్ పరిపాలనాధికారి ఎన్ డబ్ల్యు. శివేశ్వర్కార్, రెవెన్యూ బోర్డు సభ్యుడు ఎస్. రామలాల్, హోంశాఖ కార్యదర్శి శివకుమారలాల్, ఆర్థిక శాఖ కార్యదర్శిగాని లేక ఆయన నామినేటు చేసిన యితర అధికారిగాని, జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ స్పెషల్ ఆఫీసరు కానీ మిత్ర సంఘ కార్యదర్శిగా నియమించబడినవారు.

సంఘ శిఫార్సుల ననుసరించి సంస్థానంలో తాత్కాలికంగా యీ కింది 20 ప్రభుత్వోగ శాఖలను ప్రవేశపెట్టుటకు తలపెట్టబడింది ఇండియా అడ్మినిస్ట్రేటివు సర్వీసు, హైద్రాబాద్ అడ్మినిస్ట్రేటివు సర్వీసు, తాసిల్దారు ఉద్యోగశాఖ, ఇండియా పోలీసు సర్వీసు, హైద్రాబాద్ పోలీసు, న్యాయ, ఇంజనీరింగు, వైద్య, ప్రజారోగ్యం, వైద్యశాఖలు (మహిళలు), ఆటవీశాఖ, అకౌంట్లశాఖ, విద్యాశాఖ (మహిళలు), ఆదాయం పన్నుశాఖ పశువైద్యశాఖ, సహకార శాఖ, కార్మిక యోగక్షేమశాఖ, వ్యవసాయశాఖ సైన చెప్పబడిన వాటిలో లేని గజిటెడ్ ఉద్యోగాలకుగాను జనరల్ సర్వీసు. ఇండియా అడ్మినిస్ట్రేటివు, పోలీసు సర్వీసులను ఏర్పాటు చేయడం యీ విషయంలో ప్రభుత్వం అవలంబించే విధానంమీద ఆధారపడి ఉంటుంది. అని ఒకవేళ ఏర్పాటు చేయబడని పక్షంలో ఆ శాఖలకింది ఉద్యోగాలను హైద్రాబాద్ ప్రభుత్వ శాఖలలో చేర్చవలెను.

సంఘం పరిశీలించ వలసిన ముఖ్య విషయాలు ప్రభుత్వోద్యోగ శాఖల స్థాయీ స్థిరీకరణ, ఉద్యోగాలలో రిక్రూటు చేయుటానికి అవసరమగు నియమ నిబంధనలు తయారు చేయుట

అధికాహారోత్పత్తి కార్యక్రమానికి ఇంజనీరింగు సిబ్బంది ఆవశ్యకత

రాష్ట్రాలకు కేంద్రవ్యవసాయశాఖ సూచన

న్యూఢిల్లీ సెప్టెంబరు 14 రాష్ట్రాలలోను, సంస్థానాలలోను గల ఇంజనీరింగు సిబ్బందిలో వీలైనంత ఎక్కువ మందిని అధికాహారోత్పత్తి కార్యక్రమానికి వినియోగించ వలసిందని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారు సూచించినట్లు తెలుస్తున్నది ఇంజనీరింగు సిబ్బంది అవసరమైన అధికాహారోత్పత్తి కార్యక్రమానికి చెందని ప్రణాళికలకు ద్వితీయ ప్రాధాన్యమివ్వవలసిందనీ, ఇంజనీరింగు విద్యార్థులను ఉత్తరోత్తరా అధికాహారోత్పత్తి కార్యక్రమంలో నియోగించటానికి వీలగునట్లుగా, వారికి ప్రాక్టికల్ ట్రయినింగులో భాగంగా పొలం పని శిక్షణ కూడ యివ్వవలె ననీ, పశ్చే, చిన్న చిన్న కట్టడములలో ప్లానులు, అచనాలు తయారు చేయటానికి వీలగునట్లుగా విద్యార్థులకు 6 నెలల పాటు శిక్షణ యివ్వవలసిందనీ, కూడ వ్యవసాయ శాఖ సూచించింది.

నగరఫిర్కా గ్రామాల పంచాయతీబోర్డు ఎన్నికలు

నగరి, సెప్టెంబరు 11 ఈ ఫిర్కాలోని ఈ కింది గ్రామాల పంచాయతీబోర్డు అధ్యక్షు, ఉపాధ్యక్షు ఎన్నికలు జిల్లా పంచాయతీ ఆఫీసరు ఎం. ఎస్, చెన్నారెడ్డిగారి ఆధ్వర్యమున జరిగి యీ కింది వారు ఎన్నుకోబడిరి సత్రవాడ పంచాయతీబోర్డు అధ్యక్షులు వంగాం కన్నియప్ప మొదలి, ఉపాధ్యక్షులు, నల్లింది ముత్తయ్య మొదలి

వీరకాపేరిరాజాపురం పంచాయతీ బోర్డు అధ్యక్షులు చప్పిడి కొండమనాయుడు, ఉపాధ్యక్షులు సి, చలమనాయుడు,

వెంకటపతి రాజా పేట పంచాయతీ బోర్డు అధ్యక్షులు పేయం గణపతి మొదలి, ఉపాధ్యక్షులు సి, అణ్ణామలై మొదలి,

జగన్నాథపురం పంచాయతీ బోర్డు అధ్యక్షులు సి, చెంచురాఘవరాజు ఉపాధ్యక్షులు గుంటమడుగు సుబ్రహ్మణ్యం రాజు (స్వ. వి)

హైద్రాబాద్ రోటరీ క్లబ్బు సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 15

హైద్రాబాద్ రోటరీక్లబ్బు ప్రథమ సమావేశం నిన్న సాయంకాలం రోటరీ క్లబ్బులో జరిగినప్పుడు నవాబ్ జైన్ యార్ జంగ్ బహదూర్ అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. రాజాధోండీ రాజ్, ఎన్ ఎన్ గుప్త ఉపాధ్యక్షులుగాను, డా॥ ఆర్ కె భండారి గౌరవ కార్యదర్శిగాను, ఎఫ్. డి మెహతా సంయుక్త కార్యదర్శిగాను, జె డి ఇటాలియా గౌరవ కోశాధికారిగాను ఎన్నుకోబడినారు. ఎన్ ఎన్ రెడ్డి, ఇటాలియా బల్వంత్ సింగ్ ఎఫ్ ఎస్ షెనాయ్. ఎం జి లక్ష్మీనరసు, డా॥ ఎల్. డి. భాత్రి, బిమన్ ఎన్. కె మండల్ క్లబ్బు డైరెక్టర్లుగా ఎన్నుకోబడినారు.

దివాకర్ ఆగమనం

భారత ప్రభుత్వ సమాచార శాఖ డెప్యూటీమంత్రి ఆర్. ఆర్. దివాకర్ గారు కన్నడుల నాదహబ్బ ఉత్సవాలలో పాల్గొంటానికి యీ నెల 29 న హైద్రాబాద్ వస్తారని తెలుస్తున్నది.

ఇద్దరి హత్య

చంద్రరామయ్య, నరసయ్య అనువారిని కొత్తగూడెం దగ్గర యీ నెల 11 న విధ్వంసక దళంవారు కాల్చిచంపినారని యిక్కడకు వార్తలు వచ్చినవి

ఉద్యోగ వార్తలు

ప్రభుత్వ పునరావాస శాఖ కార్యదర్శి నరేంద్ర బహదూర్ రెవెన్యూ శాఖ కార్యదర్శిగా నియమించబడినారు

నవాబ్ సలార్ జంగ్ ఎస్టేటు మాజీ కార్యదర్శి అబ్దుల్లా ఖురేషీ పునరావాస శాఖ కార్యదర్శిగా నియమించ బడినారు.

మద్రాసు వార్తలు

గాంధీస్తూపం

నాగరు కోయిలలో ప్రధాని తెరచుట

నాగరుకోయిల్, సెప్టెంబరు 13 ప్రధాని కుమారస్వామి రాజాగారు, మునిసిపలు పార్కులో 50 అడుగుల గాంధీస్తూపమును నేడు తెరచిరి. ఈ స్తూపమునకు ఎనిమిది వైపుల గాంధీబోధలన్నియు చెక్కబడినవి హత్యనటకుడు ఎన్ ఎస్ కృష్ణనుగారు దీని నిర్మాణమునకు రూ 40000 యిచ్చిరి. ప్రధాని తన ఉపన్యాసంలో గాంధిస్మారక స్తూపం, వారి బోధనలు ప్రజలు మరచిపోకుండా చేయగలదనియు, వాటిని అనుసరించుటకు ప్రోత్సాహకరంగ నుండగలదనియు చెప్పిరి. గాంధిజి ఆదర్శాల కనుగుణ్యంగా ప్రవర్తిస్తేగాని, కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యం కాపాడుకొనుట కష్టమనిరి.

ఎన్. ఎస్. కృష్ణనుగారి హాస్యప్రదర్శనములను కొనియాడుచు, హాస్యప్రవీణుడను డాక్టరు బిరుదు వీరికివ్వవచ్చునిరి.

బాలబాలికల సమష్టి విద్య

మదరాసు, సెప్టెంబరు 13 ప్రాథమిక పాఠశాలలో యికనుండు బాలురకు వేరు బాలికలకు వేరుగ బడులుండనవసరంలేదు. అట్టివాటిని కలిపి ఒకటిగ చేయవచ్చునని, ప్రభుత్వంవారు జిల్లాబోర్డులకు తెలిపిరి. ఇవస్పెక్టరుశాఖలుగూడ పబ్లిక్ నేటు తరగతిలో కలిపి జేయవచ్చునని, సీనియరు ఉపాధ్యాయినులు బాలుర పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగ నియమించ వచ్చునని తెలిపిరి.

పొరుగూరు బస్సు ప్రయాణికులకు వసతులు

కార్పొరేషనులో తీర్మానము

చెన్నపట్నం, సెప్టెంబరు 14 మదరాసు కార్పొరేషను ప్రత్యేక సభ నిన్న సాయంత్రం మేయరు శ్రీ యస్. రామస్వామినాయుడుగారి అధ్యక్షతనం జరిగినపుడు పాకీపని లారీలుకొనేనిమిత్తం రూ 50 వేల ఋణము ప్రభుత్వమునుండి కోరుటకు దరఖాస్తుపెట్టుకొన శాంక్షను నొసగబడెను.

ఈ సభ తరువాత సాధారణ సభ జరిగెను మదరాసు విశ్వవిద్యాలయం తరపున కార్పొరేషనుకు ఎన్నికగాంచిన శ్రీమతి మీనాంబాల్ శివరాజ్ గారు ప్రమాణము తీసుకొనిరి

కార్పొరేషను మూడల్ ఫలహార మందిర మొకదానిని నిర్వహించే విషయమై కమిషనరు చేసిన సూచనలనుగూర్చి కొంత చర్చ జరిగి ఆ విషయము కమిషనరు పునరాలోచనకు నివేదింపబడెను. చెన్న నగరమున పొరుగూర్ల బస్సుస్టాండులో ప్రయాణికులు బండ్లకుగాను చాలా ఎక్కువ సేపు కాచుకొనియున్నందున వారల సౌకర్యార్థము మంచినీటి సప్లయి తదితర వసతులు కలుగజేయవలెనని కోరుతూ శ్రీ డి. కన్నప్పన్ ప్రతిపాదించిన తీర్మానమును కూడా సభవారు ఆమోదించిరి

పంచాయతీ సెలక్టు కమిటీ

పంచాయతీబిల్లు సెలెక్టుకమిటీ 15 వ మధ్యాహ్నము సమావేశము కానున్నది.

నూతులకు నబ్సిడీ

ఒక నూతిక్రింద ఒక ఎకరం ఆయకట్టు ఉన్న సబ్సిడీ ఇవ్వవచ్చునన్నా నిబంధన మారలేదని మద్రాసుప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

చిన్న స్వామి ముదలి సంగీత గ్రంథములు

మదరాసు, సెప్టెంబరు 12. కీ॥ శే॥ ఎ. ఎం చిన్నస్వామి మదల్యారు కర్నాటక సంగీతం పరిశోధన చేసి పాశ్చాత్య ఫక్కీని ప్రాచ్యసంగీతానికి శబ్దాది సూచన గ్రంథం వ్రాసిన మహనీయుని గ్రంథములు యింకను అచ్చు పడనివి ఎన్నో, పాండిచ్చేరిలో గలవు వాటిని తెప్పించి యీ రాష్ట్రంలో నెచటనయిన కేంద్రస్థానమున యుంచవలెనని, ప్రొఫెసరు పి. సాంబమూర్తి గారు, మదరాసు విశ్వవిద్యాలయం సంగీత శాఖాధికారులు సూచించుచున్నారు.

చిన్నస్వామి గారు, త్యాగరాయుని శిష్యులు, ఉమయాల్పురం కృష్ణ భాగవతారు, సుందరం భాగవతారు గార్లు త్యాగరాయ కృతులు పాడగ విన్నారు, వారి గ్రంథములు చూచినచో 'వెంకటేశ నిన్ను' అను మధ్యమావతి కృతియు, 'మనసాయెటు లోర్తునే' అను మలయమారుతం కృతి నేను పాడుచున్న ఫక్కీ సరికాదని తెలియగలదు. మదరాసు గ్రంథాలలో యింకను ప్రకటింప బడని త్యాగరాయ కృతు లెన్నో యుండ వచ్చని కూడ ప్రొఫెసరు సాంబమూర్తి గారు తెలిపిరి

మతంమారిన హరిజనులు

చెన్నపట్నం, సెప్టెంబరు 14 హరిజనులు క్రైస్తవులై తిరిగి హరిజనులుగా మారినచో వారిపిల్లలకు బళ్లలో పూర్తి ఫీజు మినహాయింపు ఇవ్వబడునని మదరాసు ప్రభుత్వంవారు ఉత్తర్వు చేసిరి.

మెడికల్ సెషన్సు జడ్జి సాక్ష్యం

నిజాం దాబాను సెప్టెంబరు 13 పోబ్బా హత్యకేసు సందర్భంలో కాశీంరజ్వీ ప్రభృతులను విచారిస్తున్న స్పెషల్ కోర్టులో మెడికల్ సెషన్సు జడ్జి మహమ్మద్ ఫైజుల్ దీన్ ఫరూకీ ఈలా చెప్పారు.

నేను నగరంలో చీఫు మాజిస్ట్రేటును కాబట్టి అభియోగులు నా ముందు హాజరుపెట్టవలసిన బాధ్యత పోలీసులమీద వున్నది నుర్తింపువిద్యాసాలు జరుపదలచుకున్నప్పుడుగూడా పోలీసులు నాకు అభ్యర్థన పత్రాన్ని పెట్టుకోవలసివుంది.

కొన్ని వస్తువుల విషయంలో రసాయనిక పరీక్ష అవసరమని పోలీసులు భావించారు అట్లా పరీక్షను పెట్టడానికిముందు పోలీసులు ఆవస్తువును నాదగ్గరకు పంపవలసివుంది.

1948 అక్టోబరు 21వ తేదీ నాడు మునీంఖాన్ స్టేటుమెంటును రికార్డు చేయవలసివున్నదంటూ సి. ఐ డి. పోలీసులు నాకు ఒక అభ్యర్థన పత్రాన్ని పంపుకున్నారు. అందు నాక్రింద పనిచేస్తూవున్న 6 వ మేజస్ట్రేటు శంకర్ ప్రసాద్‌ను ఆపనికి నేను నియోగించాను. ఆయన మునీంఖాన్ స్టేటుమెంటును రికార్డుచేసి దాన్ని నా ఆఫీసుకు పంపించారు దాన్ని నేను ఆమోదించిన సంతకం గూడా దానిమీద వుంది.

1948 అక్టోబరు 24 వ తేదీనాడు మోహీన్‌రాజా స్టేటుమెంటును రికార్డు చేయవలసిందిగా సి. ఐ డి వారు ఇంకోసారి నన్ను అభ్యర్థించివున్నారు. అందుకు నేను రెండో సిటీ మేజస్ట్రేటును నియోగించాను.

1948 అక్టోబరు 30 వ తేదీ నాడు సి. ఐ డి. వారిదగ్గరనుంచి ఇంకో అభ్యర్థనం వచ్చింది. అది అప్రూవరు అప్రోవర్ స్టేటుమెంటును రికార్డు చేయవలసిందిగా కోరుతూ వచ్చింది

ఈ విధంగా నాదగ్గరకువచ్చినవాళ్ళను ఒక్కళ్ళనుగూడా నేనిప్పుడు గుర్తుపట్టలేను.

ఈ మూడుసార్లుగాక ఇంకోసారిగూడ సి. ఐ. డి. పోలీసువారు నాకు ఒక అభ్యర్థనాన్ని పంపుకున్నారు. అది ఏదోవస్తువును రసాయనికపరీక్షకు పెట్టడాన్ని గూర్చింది. ఆపరీక్షకు నేనుఇచ్చిన ఉత్తర్వుమీద నా స్వంతసంతకాన్తా సంతకంవున్నది తరువాత దాన్ని రసాయనిక పరీక్షకునిక్కి పంపించాం.

తరువాత రజ్వీస్లీడరు బాకర్ హుస్సేన్ ఆయన్ను క్రాసుపరీక్ష చేసిన సందర్భంలో, అభియోగులను రిమాండులో వుంచవలందిగా ఏ మేజస్ట్రేటుకు పోలీసులు అప్లికేషను పెట్టుకున్నారో, ఆమేజస్ట్రేటే ఆఅభియోగులను పరీక్షించే సంప్రదాయం మామూలుగా నిజాంలో వున్నదని ఆయన అన్నారు. రసాయనిక పరీక్షకోసమని పోలీసులు తన ఆఫీసుకు పంపిన వస్తువులను పంచ్‌నామాచీటితో గూడా జాగ్రత్తగా వుంచడం జరిగింపని గూడా ఆయన చెప్పారు.

2, 3 అభియోగుల తరపు స్లీడరు దావూద్ ఖాన్ క్రాసుపరీక్ష చేసినప్పుడు కొన్ని ఉత్తర్వులమీద తన స్వదస్తూరితోనే జారీచేయబడినాయని వాటిమీద తన సంతకాలు గూడా వున్నాయని ఆయన చెప్పారు.

జనాబ్ మహ్మద్ ఫరూకీ ప్రాసిక్యూషన్ తరపున వచ్చిన సాక్షులలో 37 వాడు. ఇవ్వాళటితో ఈయన సాక్ష్యం పూర్తి అయింది.

ఫరీద్‌కోటకు నెహ్రూ ప్రయాణం

ఫరీద్‌కోట, సెప్టెంబరు 15. భారత ప్రధాని నెహ్రూ ఈ 17-వ తేదీన ఫరీద్‌కోటకు రానున్నారు బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తారు.

ఇండోనీషియాకు అధికార ప్రదానం

యేతేదీని ప్రకటితమయ్యేదీ యింకా తేలలేదు

హేగ్, సెప్టెంబరు 14 ఇండోనీషియాకు అధికారప్రదానంచేసే తేదీ త్వరలోనే ప్రకటితం కానుందన్న వార్తను ఇక్కడ చాలామంది గణించడంలేదు.

ప్రతివీడు సెప్టెంబరు 8 వ వారంలో డచ్చిపార్లమెంటు సమావేశం జరగడం, అందులో డచ్చి రాజరికంవారు మాట్లాడటం సంప్రదాయసిద్ధంగా వస్తూవున్న విషయం. అందువల్ల ఈ సెప్టెంబరులో మూడో మంగళవారంనాడు రాయల్ హౌస్ మినా రాణి అటువంటి ప్రకటన చేస్తుందని ఎవరు అనుకోవడం లేదు.

అయినా, ఈ తేదీ విషయంలో ఏదో ఒక నిర్ణయంచేస్తే, రౌండ్ టేబుల్ సమావేశ కార్యకలాపం చురుకుగా సాగే సావకాశం వున్నదని అంతా భావిస్తున్నారు.

మద్రాసు మంత్రి పరమేశ్వరన్ గారి వివాహం

తిరుపతి, సెప్టెంబరు 14 ఈ వేళ ఉదయం ఫిర్కా అభివృద్ధి మంత్రి గా బి. పరమేశ్వరన్ గారికీ, మిస్ శారదాబాయి గారికీ వివాహం జరిగింది. ఈమె తెంగుపూరు కళాశాల విద్యార్థిని అని తెలుస్తున్నది. వివాహంఅయిన తరువాత వధూవరులిద్దరూ తిరుపతి కొండపైకి వెళ్ళి స్వామిని పూజించుకున్నారు పీఠాధిపతికి అనేకమైన అభినందనాలు అందినవని తెలుస్తున్నది

సిగార్ లైటర్ రు 3/-

పాగత్రాగేవారి కందరికీ ముఖ్యావశ్యకమైనది నికిల్‌లేను అందమైనది చాలకాలము మనును

ఇదివుంటే నిప్పుపెట్టే అవసరం లేదు ఒకటి సెం 1 రు 3/- సుపీరియర్ రు 4/8 శ్రేష్ఠమైనది రు 6/- హై క్లాస్ రు 8/- రాళ్ల 1 డజన్ రు 1/- పోస్టేజి 12 అ ఏటిని 3 ఒకసారికొంటే ఒక యు ఎస్ ఏ పెంనెస్ కలం ఉచితం.

AMERICAN COMMERCIAL STORE
Post Box No 12213 CALCUTTA 5

GAMMA NEEDLES



EXCELSIOR WATCH CO., LTD.
(Watch & Clock Dept)
P O Box 3001
64A, Abdul Rehman St Bombay 3

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

గాంధీ జన్మోత్సవానికి ప్రత్యేక రికార్డులు!

న్యూఢిల్లీ, బిర్లాభవనంలో మహాత్ముని ప్రార్థనా సంభాషణలు * సెప్టెంబరు'47—జనవరి'48
1 రాం నాం N 20085, 2 న్యాయ N 20086
3 హిందూదర్మ N 20087, 4 ఆత్మశుద్ధి, & చర్చా N 20088, 5 జాతీయ ఏకత N 20089,
6 హింసా బోర్ అధికార్ N 20090

హిందూస్తాని
N 35986
పండ్రా ఆగస్టు హై
హమేం ప్యారా
2 భాగాలు

మహమ్మద్ షరీఫ్
N 35987
గాంధీ కీ జీత్ హై
భారత్ వాలోం కా ఖుర్బానీ



ఘంటసాల తెలుగు
N 28598
భారతీయుల
అమ్మ సరోజినీ దేవి

తెలుగు
యం. వెంకటరాజు
N 28597
స్వాతంత్ర్య వీరుడా
భారత జనని

ఆర్కెస్ట్రా N 31073
జనగణమన
వందేమాతరం
హెచ్ ఎం వి ఆర్కెస్ట్రా

"హిస్ మాస్టర్స్ వాయిస్"

మీరు ఎక్కువ ఆడంబరముగానుండవచ్చును

క్యాషీర్ బకెట్ సుగంధ ద్రవ్యములు మీకు అందము, వక్షదనము, ప్రకాశము వీటినిచ్చును అందువలననే అన్నిపోట్లలోను సౌందర్యవంతమగు స్త్రీలందరు కాష్మీర్ బకెటనే వాడుచున్నారు మీ స్నానానంతరము దేహముమీద కాష్మీర్ బకెట్ టాల్కమ్ పౌడరు చల్లుడు ఇది గంటలకొలది మీకు హాయిగా నుండి చల్లదనము నిచ్చును

కాష్మీర్ బకెట్

కాశ్మీర్‌వారి ఎస్తువులు 1808 నుంచి ప్రపంచమునకు పేరుబాందినవి

ముఖమునకు క్రీములు—సెంట్లు—పౌడర్లు—లిప్‌స్టిక్‌లు—రూజ్‌లు—బ్రిలియన్ టైన్—చేతికి ముఖమునకు లోషనులు

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press
No. 7, Thambu Chetty Street G. T. Madras